ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 21 మార్చి 2025

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 79
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

హరీష్‌రావు, మాజీ డిసిపిల కేసు కొట్టివేత

హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

మిగతా 2 లో..



## ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

క్యాట్ ఆదేశాలపై 24 వరకు హైకోర్టు స్టే

హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఏపీలో రిపోర్టు చేయాలంటూ డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులపై ఈనెల 24 వరకు స్టే విధించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో

మిగతా 2 లో..

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

## బీజాపూర్ అడవులు మరోసారి కాల్పుల మోత
## అడవుల్లో పోలీసుల కూంబింగ్ ఆపరేషన్

- 30మంది నక్సల్స్ హతం!
- ఎదురుకాల్పుల్లో రిజర్వ్ గార్డ్ జవాను మృతి
- కొనసాగుతోన్న యాంటీ-నక్సల్స్ ఆపరేషన్
- మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యం



**మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ -దంతేవాడ జిల్లా సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 30 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 30 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి.**

బీజాపుర్,మార్చి20(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. ఒకేరోజు భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపూర్‌లో 26మంది, కాంకెర్ ప్రాంతంలో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్‌కు చెందిన ఒక జవాను అమరుడైనట్లు పేర్కొన్నారు. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అంద్రి అడవుల్లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం 7గంటల నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీనష్టం వాటిల్లినట్లు అధికారులు వివరించారు. ఘటనాస్థలిలో 26 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక, ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూఎన్‌కౌంటర్ జరిగింది. ఇక్కడ డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది

మిగతా 2 లో..

# మిస్‌వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

- మే 7నుండి 31వరకు పోటీలు
- తెలంగాణకు ఖ్యాతి. పర్యాటకానికి మహర్దశ
- ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి

హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు

మిగతా 3 లో..



## చిరంజీవికి యూకే పార్లమెంట్ సన్మానం

- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
- చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్



హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు

మిగతా 3 లో..

## బెట్టింగ్ యాప్స్‌లో విచారణ

- టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు
- రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌లపై కేసు
- పంజగుట్ట పోలీసుల విచారణకు విష్ణుప్రియ
- సెల్‌ఫోన్ సీజ్‌చేసిన పోలీసులు



హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో

మిగతా 3 లో..



**కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల చాలామంది పదేళ్లు నష్టపోయారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌తో పాటు కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, బడుగుబలహీన వర్గాల వారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారని ఆయన అన్నారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుకే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలను ఇచ్చామని తెలిపారు.**

# ప్రజాపాలనలో కొలువుల పండగ

## ఏడాదిలోనే 59,000 ఉద్యోగాలు

- కారుణ్య నియామకాలు మీ హక్కు
- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం
- నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి
- జాబ్ క్యాలెండర్‌తో పాటు కారుణ్య నియామకాలు
- స్వరాష్ట్రంలోనూ నెరవేరని నిరుద్యోగుల కల
- నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది
- బిల్డ్‌నౌ వెబ్‌సైట్లో అప్లై చేయాల్సిందే
- మిస్‌వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా

మిగతా 2 లో..

## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

**విషప్రచారంతోనే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది**

- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కేటీఆర్ ప్రసంగం
- పాదయాత్రకు సిద్ధం అవుతున్న కేటీఆర్
- వచ్చే యేడాది ప్రారంభిస్తానని వెల్లడి



సూర్యాపేట,మార్చి20(సాక్ష్యం): ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు.

మిగతా 2 లో..

## నేటినుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
- పక్కాగా ఏర్పట్లుచేసిన విద్యాశాఖ

హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల



మిగతా 3 లో..

# సంపాదకీయం

## రాజకీయ సంస్కరణలు రావాలి !

రాజకీయ సంస్కరణలు లేకుండా భారత్మనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథిమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందలకోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సభ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్మ్‌ల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. రాజకీయ నేతల అవినీతిపై తక్షణం లోక్‌పాల్ ఏర్పాటు అత్యావశ్యకం. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది.

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్



మొదటిపేజీ తరువాయి..

సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. బీజాపూర్‌లోని జాతీయ పార్క్‌లో ఫిబ్రవరి 9వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరు జవాన్లు కాల్పుల్లో మరణించారు. ఎన్‌కౌంటర్‌లు తీవ్రరూపం దాల్చడంతో అరణ్యాన్ని వీడుతున్న మావోయిస్టుల సంఖ్య పెరుగుతోంది. ఫిబ్రవరిలో 18 మంది నక్సలైట్లు నక్సలిజం వదిలేసి జనజీవనంలోకి వచ్చారు. 2025లో మొత్తం 81 మావోయిస్టులను భద్రత దళాలు బలిగొన్నాయి. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు- లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు- హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు- ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు- నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

మొదటిపేజీ తరువాయి..

డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ని ఆశ్రయించారు. స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. డీవోపీటీ-, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణ వాయిదా వేసింది. డీఓపీటీ- ఉత్తర్వుల మేరకు ఈనెల 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉండగా.. అభిషేక్ మహంతి హైకోర్టును ఆశ్రయించారు. డీఓపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటాయించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తెలంగాణకు చెందిన అభిషేక్ మహంతిని నిబంధనలకు విరుద్ధంగా ఏపీకి కేటాయించారని ఆయన వాదించారు. గతంలో ఈ కేటాయింపులపై డీఓపీటీకి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందని, అఖిల భారత సర్వీసు అధికారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని మళ్లీ కేటాయింపులు చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు అభిషేక్ మహంతి తన స్థానికతతో పాటు-... సర్వీసు వివరాలన్నీ డీఓపీటీ-కి సమర్పించారని, వీటిని పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పిటీ-షనర్ వాదనలు విన్న హైకోర్టు డీఓపీటీ-తో పాటు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# ప్రజాపాలనలో కొలువుల పండగ



మొదటిపేజీ తరువాయి..

చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులో కోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు. కారుణ్య నియామకాలు మీ హక్కు అని, గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పది సంవత్సరాలు నష్టపోయారని సీఎం రేవంత్ అన్నారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదని, పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారని, నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని, అందుకే ఏడాదిలోనే 59,000 ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని, తమకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు బీఆర్ఎస్‌ను ఓడించారని అన్నారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదని, నిరుద్యోగుల బాధలు తనకు తెలుసని అన్నారు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చానని, పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చామని, 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని తెలిపారు. గతంలో పేదలకు వేరుగా పెద్దలకు వేరుగా నిర్మాణ అనుమతులు ఉండేవని, ఇప్పుడు ఎంత పెద్దోడైనా బిల్డ్ నౌ వెబ్‌సైట్లో అప్లై చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఏపీలో టీటీడీ ఉంటే, మనకు వైటీడీ ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిసారీ దర్శనాల కోసం వాళ్లను అడుక్కోవడం ఎందుకని, మనకు యాదగిరిగుట్ట లేదా భద్రాచలం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణకు అద్భుతమైన సాంస్కృతిక వారసత్వం ఉందని, మన ప్రాంతాలను మనం అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. సిలికాన్‌వాలీయే ఇప్పుడు తెలంగాణవైపు చూస్తోందని, నిన్ననే మెక్‌డొనాల్డ్ కంపెనీ వచ్చిందని వెల్లడించారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

మొదటిపేజీ తరువాయి..


పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు- రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

మొదటిపేజీ తరువాయి..

మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారాసను అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేయనున్నట్టు- ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రపై కసరత్తు జరుగుతోందని, తాను సిద్ధమవుతున్నానని తెలిపారు. అధినేత అనుమతితో వచ్చే ఏడాది నుంచి చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం జిల్లాల పర్యటనలు ప్రారంభించానన్న కేటీ-ఆర్.. డిసెంబరు వరకు పార్టీ బలోపేతం చేసే కార్యక్రమాల్లో నిమగ్నం అవుతామని చెప్పారు. భారాస రజతోత్సవాలతో పాటు- శిక్షణా తరగతులు, సభ్యత్వ నమోదు, కమిటీ-ల ఏర్పాటు- సంస్థాగత కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు- వివరించారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందని, సూర్యాపేట కార్యక్రమానికి బహిరంగసభ తరహాలో జనం తరలివచ్చారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ తెలిపారు. పాదయాత్ర చేస్తే ముఖ్యమంత్రి అయిపోతారన్న నమ్మకం రాజకీయ నాయకుల్లో బలపడిపోయింది. అందుకే పాదయాత్ర చేయడానికి సిద్ధంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రకు సిద్ధమయ్యారు. వచ్చే ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పాదయాత్ర సాగుతుందని ఆయన అన్నారు. కేటీఆర్ పాదయాత్ర ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ పాదయాత్ర చేసి పార్టీని గెలిపించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఉమ్మడి ఎపిలో తొలుత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2003, ఏప్రిల్ 9వ తేదీన పాదయాత్ర చేపట్టారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి ఈ పాదయాత్ర ప్రారంభం అయింది. మొత్తం 60 రోజుల పాటు- 1,500 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, పశ్చిమ, తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల మీదుగా 11 జిల్లాల్లో పర్యటించారు. శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం వద్ద పాదయాత్ర ముగిసింది. మరుసటి సంవత్సరం 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'వస్తున్నా.. మీకోసం' పేరిట పాదయాత్ర చేశారు. 62 ఏళ్ల వయసులో 7 నెలల పాటు- కుటుంబానికి దూరంగా ఉంటూ వేల కిలోమీటర్లు నడిచారు. 2012 అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ జయంతి రోజు ప్రారంభించారు. అంతకుముందు రేవంత్ రెడ్డి కూడా పాదయాత్ర చేశారు.



## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

### భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి 20(సాక్ష్యం): ఇటీవల కాలంలో విడాకులు, తప్పుడు కేసులను పేర్కొంటూ భర్తల్ని హింసించే భార్యల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా లేని భరణాన్ని డిమాండ్ చేస్తున్నారు. వీటిపై ఇటీవల సుప్రీంకోర్టుతో పాటు- పలు హైకోర్టులు కీలక వ్యాఖ్యలు చేశాయి. తాజాగా, ఢిల్లీ హైకోర్టు మహిళ దాఖలు చేసిన భరణం పిటిషన్‌పై కామెంట్స్ చేసింది. సంపాదించే సామర్థం ఉన్న, అర్హత కలిగిన మహిళలు తమ భర్తల నుంచి మధ్యంతర భరణాన్ని కోరకూడదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. గురువారం ఓ కేసులో జస్టిస్ చంద్రధారి సింగ్ మాట్లాడుతూ.. సీఆర్‌పీసీ లోని సెక్షన్ 125(భార్యలు, పిల్లలు, తల్లిదండ్రుల పోష) జీవిత భాగస్వాముల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి, భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ ఉద్దేశమని, 'పని చేయకుండా ప్రోత్సహించేందుకు కాదు' అని అన్నారు. దీంతో విడిపోయిన భర్త నుంచి మధ్యంతర భరణాన్ని నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ని హైకోర్టు కొట్టివేసింది. ఆస్ట్రేలియా నుంచి మాస్టర్స్ డిగ్రీ, దుబాయ్‌లో పనిచేసిన అనుభవం కలిగిన మహిళ భరణాన్ని డిమాండ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పిటిషనర్‌గా ఉన్న మహిళలకు ప్రపంచ వ్యవహారాలపై విస్తృత అవగాహన ఉ ందని, బలమైన విద్య నేపథ్యం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. జీవనోపాధి కోసం భాగస్వాములపై ఆధారపడే మహిళల మాదిరిగా కాకుండా, ఆమె స్వయంగా సంపాదించే అవకాశం ఉందని, భరణంపై ఆధారపడకుండా ఉద్యోగం వెతుక్కోవాలని కోర్టు ఆమెకు సూచించింది.

## ప్రయాణికులకు దక్షిణమధ్య రైల్వే శుభవార్త

### వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ -ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు- ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టు-కొని చర్లపల్లి-కన్యాకుమారి-చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటు-లో ఉంటు-ందని చెప్పింది. ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ -ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు- ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టు-కొని చర్లపల్లి-కన్యాకుమారి-చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటు-లో ఉంటు-ందని చెప్పింది. అదే రోజు రాత్రి 9.50 గంటలకు రైలు బయలుదేరి.. రెండోరోజు ఉదయం 2.30 గంటలకు గమ్యస్థానం చేరుకుంటు-ందని.. కన్యాకుమారి-చర్లపల్లి (07229) రైలు ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం రాకపోకలు సాగిస్తుందని తెలిపింది.

## ఎసిబికి చిక్కిన లంచగొండి సబ్ రిజిస్ట్రార్

జనగామ,మార్చి20(సాక్ష్యం): రూ. 20 వేలు లంచం తీసుకుంటూ స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన గురువారం చోటు- చేసుకుంది. చిల్పూరు మండలం వెంకటేశ్వరపల్లె గ్రామానికి చెందిన బట్టమేకల యాదగిరికి ఇద్దరు కుమారులు ఉ న్నారు. వారిద్దరికీ తమ ఆస్తిలోని ఇల్లు, ఖాళీ స్థలాన్ని సమానంగా పంచాలనే ఉ ద్దేశంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇద్దరు కుమారులు బట్టమేకల శివరాజు, ధర్మరాజు వచ్చారు. 500 గజాల ఇంటి స్థలం ఉంది. దీనిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా పార్ట్.1 పార్. 2గా చేస్తానని రూ. 22 వేలు ఇవ్వాలన్నారు. దీంతో ఇద్దరు కుమారులు డబ్బులు ఎక్కువగా అవుతున్నాయని చెప్పడంతో మధ్యవర్తి వారి వద్దకు వచ్చి ఒప్పందం కుదుర్చుకొని రూ. 20 వేలకు ఒప్పుకున్నారు.ఇబ్బందులు పడ్డ శివరాజు హన్మకొండలోని ఏసీబీ డీఎస్పీ సాంబయ్యను కలవగా పథకం ప్రకారం గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో రూ. 20 వేలు రామకృష్ణ వద్ద అసిస్టెంటు-గా పనిచేస్తున్న రమేశ్‌కు అందించారు. దీంతో వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు-కొని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం ఉదయం ఏసీబి ఆఫీసులో సరెండర్ చేస్తున్నట్లు- ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని, ఎవరైనా అక్రమంగా డబ్బులు అడిగినా.. ఇబ్బందులకు గురిచేసినా మాకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్. రాజు, ఎస్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

### జీహెచ్‌ఎంసీ ఎన్నికల కేసు కొట్టివేత

హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్‌ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మహిళలు మృతి

మెదక్,మార్చి20(సాక్ష్యం): మెదక్ జిల్లా పెద్దశంకరం పేట మండలం కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కోలపల్లి వద్ద ఆగి ఉన్న పర్యాటకుల బస్సును ఓ డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే బస్సులో ఉన్నవారు కిందకు దిగడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం నుంచి 40 మంది పర్యాటకులు టూరిస్టు బస్సులో తీర్థయాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో షిర్డీ నుంచి శ్రీశైలం వెళు న్నారు. అయితే గురువారం తెల్లవారుజామున బస్సు డ్రైవర్ చాయ్ తాగేందుకు కోలపల్లిలో ఓ హోటల్ వద్ద బస్సు నిలిపారు. వెనుకనుంచి వచ్చిన ఓ డీసీఎం.. బస్సుపైకి దూసుకెళ్లింది. దీంతో బస్సు వద్దే నిల్చున్న ఓ మహిళ అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జోగిపేటలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ మరో మహిళ చనిపోయారు. మిగిలినవారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతులను నారాయణమ్మ (50), సూరప్పమ్మ (62)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మిస్‌వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం



మొదటిపేజీ తరువాయి..

మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉ ందన్నారు. ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేదుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టు-బడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని.. మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీ-ల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉ ందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉ పయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీ-ఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పేరు ప్రఖ్యాతులతో పాటు- ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచ స్థాయి పెట్టు-బడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీ-లను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఇవాళ జరిగిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పాల్గొని సందడి చేశారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారతదేశం చాలా ఇన్‌స్పైరింగ్ అని తెలిపారు. భారత్ విలువలను బోధిస్తుందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీ-లు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి 2500 ఏళ్ల చరిత్ర ఉందని ఉ ద్ఘాటించారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్థంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీ-లను తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని చెప్పారు. అత్యంత సురక్షిత పర్యాటక ప్రాంతం తెలంగాణ అని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

# బెట్టింగ్ యాప్స్‌లో విచారణ

మొదటిపేజీ తరువాయి..

అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబారాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపూర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ వ్యవహారంలో యాంకర్ విష్ణుప్రియను మూడు గంటల పాటు- పోలీసులు విచారించారు. ఆమె స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. విష్ణుప్రియ మొబైల్‌ను పంజాగుట్ట పోలీసులు సీజ్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కేసులో గురువారం ఆరుమంది విచారణకు హాజరుకావాల్సి ఉంది. కానీ కేవలం విష్ణుప్రియ మాత్రమే పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు.



విష్ణుప్రియను కూడా రెండు రోజుల క్రితమే విచారణకు హాజరుకావాలని నోటీ-సులు ఇచ్చారు పోలీసులు. అయితే వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, రెండు రోజులు తనకు సమయం ఇవ్వాలని విష్ణుప్రియ పోలీసులను కోరారు. ఇందుకు పోలీసులు అనుమతి ఇవ్వడంతో గురువారం విష్ణుప్రియ వ్యక్తిగతంగా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఉదయం 10:15 గంటలకు విష్ణుప్రియ పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరవగా.. దాదాపు మూడు గంటల పాటు- విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. విష్ణుప్రియతో పాటు- ఆమె తరపున న్యాయవాది విచారణకు హాజరయ్యారు. ఇక విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో భారీగా డబ్బులు తీసుకున్నట్లు- విష్ణుప్రియ ఒప్పుకున్నారు. మొత్తం 15 బెట్టింగ్ యాప్‌లకు ఆమె ప్రమోషన్స్ చేశారు. ఇంస్టాగ్రామ్ వేదిక ద్వారా బెట్టింగ్ ప్రమోషన్ చేశారు. ఇప్పటికే విష్ణుప్రియ బ్యాంకు స్టేట్‌మెంట్‌ను పోలీసులు తీసుకున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్‌కు సంబంధించి విష్ణుప్రియకు సంబంధించిన పోస్టింగ్‌లను ఇప్పటికే పంజాగుట్ట పోలీసులు గుర్తించారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే విధంగా ఆమె సోషల్ మీడియాలో విపరీతంగా పోస్టింగ్‌లు పెట్టడం, ఆ యాప్‌ల్లో డబ్బులు పెట్టి సంపాదించవచ్చని డైరెక్ట్‌గా చాలా మందిని బెట్టింగ్ వైపుకు మళ్లించే విధంగా విష్ణుప్రియ పోస్టింగ్‌లు పెట్టారు. వాటిపైనే మూడు గంటల పాటు పోలీసులు సుదీర్ఘంగా విచారణ జరిపారు. ఈ కేసులో నిందితురాలుగా ఉన్న విష్ణుప్రియ మొబైల్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఎప్పుడు విచారణకు పిలిచినా అందుబాటు-లో ఉండాలని పంజాగుట్ట పోలీసులు ఆదేశించారు. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ఇప్పటికే 11 మందిని నిందితులుగా చేర్చారు పోలీసులు. వారందరికీ కూడా వ్యక్తిగతంగా నోటీ-సులు జారీ చేశారు. రోజువారి విచారణలో భాగంగా ముగ్గురు ముగ్గురు చొప్పున విచారణకు రావాలని ఆదేశించినప్పటికీ కేవలం ఇద్దరు మాత్రమే విచారణకు హాజరయ్యారు. టేస్టీ తేజ విచారణకు హాజరయ్యారు. సోషల్‌మీడియాలో బెట్టింగ్ యాప్‌లపై పోస్టులు పెట్టిన కానిస్టేబుల్ కిరణ్ గౌడ్ కూడా పోలీసుల ఎదుట వ్యక్తిగతంగా విచారణకు రాగా.. మూడు గంటల పాటు- పోలీసులు అతడిని విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

# లెక్కతప్పిన బడ్జెట్ అంచనాలు

**గత బడ్జెట్ నిధుల ఖర్చుపై పొంతన ఏదీ?**

**నియోజకవర్గానికి 3550 ఇల్లు ఎక్కడ?**

**మాజీమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ప్రశ్న**

హైదరాబాద్,మార్చి20(సాక్ష్యం) :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉన్నదని, అది తూతూ బడ్జెట్ అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం సికింద్రాబాద్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించిన నిధులలో ఎంత మేర ఖర్చు పెట్టారో కూడా ప్రజలకు స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలనే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో పొందుపర్చడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు గత బడ్జెట్ లో కూడా ప్రకటించారని, ఎక్కడ ఇచ్చారో చూపిస్తారా అని ప్రశ్నించారు. అధికారం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించారని, అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం నాలాలలో పూడిక తొలగింపు పనులకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు పూడిక తొలగింపు పనులు ప్రారంభించలేదని, ఇంకెప్పుడు చేపడతారని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరంలో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, త్రాగునీటికి కటకట ఏర్పడిందని, ట్యాంకర్ లే దిక్కు అన్నట్లు-గా పరిస్థితి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వం ఊక దంపుడు ప్రసంగాలను



మానుకోవాలని హితవు పలికారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. ఇప్పటి-కై-నా ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని చెప్పారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని, ప్రజలు ఎదురు చూస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సికింద్రాబాద్, అమీర్‌పేట తహసిల్దార్ మండలాల పరిధిలోని 69 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. సికింద్రాబాద్ తహసిల్దార్ పరిధిలో 37 చెక్కులలో 20 కళ్యాణలక్ష్మి, 17 షాదీముబారక్, అమీర్ పేట తహసిల్దార్ పరిధిలో 15 మందికి కళ్యాణలక్ష్మి కింద చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల కోసం వచ్చిన పలువురు లబ్ధిదారులు తులం బంగారం ఎప్పుడు ఇస్తారు సారూ అని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటినా ఇప్పటి వరకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల వెంట ఇస్తామన్న తులం బంగారం హామీ అమలుకు నోచుకోలేదని, లబ్ధిదారులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని తలసాని చెప్పారు. అంతేకాకుండా మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం కూడా అమలు కావడం లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, లేకుంటే ప్రజల నుండి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురు కానున్నదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, సికింద్రాబాద్ తహసిల్దార్ పాండు నాయక్, అమీర్ పేట తహసిల్దార్ కార్యాలయ అధికారులు కిరణ్ కుమార్, కుమార స్వామి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అద్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రేమ్ కుమార్, శేఖర్, లక్ష్మీపతి, కూతురు నర్సింహ, రాజేష్ ముదిరాజ్, ఆంజనేయులు, మహేష్ యాదవ్, బలరాం, జమీర్, నోమాన్, వనం శ్రీనివాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉ



దయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## చిరంజీవికి యూకే పార్లమెంట్ సన్మానం

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో



రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన పాయం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 20 ,(సాక్ష్యం న్యూస్), అంగన్వాడి కేంద్రాన్ని పినపాక నియోజక వర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గురువారం మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ రాఘవ రెడ్డి , మణుగూరు ఎంపీడీవో శ్రీనివాస రావు , ఎం ఈ ఓ నాగజ్యోతి , సిడిపిఓ జయలక్ష్మి , ఐ టి డి ఏ డి ఈ మధుకర్ , ఏ ఈ ప్రసాద్ ,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సౌజన్య , కూచిపూడి బాబు ,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## 13 టాక్టర్లను సీజ్ చేసిన తహసిల్దార్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మార్చి 20,( సాక్ష్యం న్యూస్) ,మణుగూరు ఏరియాలో అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 13 ట్రాక్టర్లను గురువారం తహసీల్దార్ రాఘవరెడ్డి అదుపులోకి తీసుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరికి ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వెనకాల స్టిక్కర్లు లేని కారణంగానే మెరుపు దాడి చేసి సీజ్ చేసినట్లు తెలిపారు

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ

కందుల శ్రీకాంత్



కోదాడ మార్చి 20 (సాక్ష్యం)పట్టణం లోని తమ్మర బండ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎంపి డాక్టర్ కందుల శ్రీకాంత్, అలవల పురం బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అప్పారావు లు గురువారం ప్యాడ్స్. స్కేల్ పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం



కోదాడ మార్చి 20 (సాక్ష్యం)కోదాడ వాసవి క్లబ్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన ఓరుగంటి విజయలక్ష్మి ని కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు గురువారం శాలువాతో సన్మానించారు. పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, చల్లా విజయ శేఖర్ , ఆర్ సి బెలిదే భరత్, డిపిసి ఇమ్మడి సతీష్ బాబు , రంగా కోటేశ్వరరావు , బండారు శ్రీనివాసరావు , యాదా కిరణ్, నాగ అఖిల్,ఓరుగంటి పాండు ,ఓరుగంటి రోహిత్ ,వంగవీటి గురునాథం దంపతులు, దోగుపర్తి శ్రీనివాసరావు,హైమావతి పాల్గొన్నారు.

## సాయిమందిరంలో అన్నదానం, విశేష పూజలు



కోదాడ మార్చ్ 20 (సాక్ష్యం)కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అనంతగిరి మండలం వాయిల సింగారంకు చెందిన మానుకొండ నాగేశ్వరరావు, అంజలి, పాటి అజయ్, సంపూర్ణల దాతృత్వంతో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయిశర్మ, శరభయ్య, రంగారావు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందజేత

కోదాడ మార్చి 20 (సాక్ష్యం)కోదాడ పట్టణంలోని బాలికల హాస్టల్ నందు గౌడ అన్నలకు తాటి చెట్టు సేఫ్టీ మోకులను గౌడ సంఘంసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఎల్ ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో బిసి గర్ల్సహాస్టల్ వార్డెన్ జ్యోతి గారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు రామలక్ష్మీ పురం పెద్ద గౌడు గౌడ సంఘ అధ్యక్షులు అమర గాని యలమంద పిఎసిఎస్ ఎక్స్ డైరెక్టరు అన్నం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రామలక్ష్మి పురంగౌడ సోదరులకు తాటి చెట్ల సేఫ్టీ కిట్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ్ సోదరులు వీరయ్య నరసింహారావు చంద్రయ్య బిక్షం నరేష్ పాల్గొన్నారు



# ఎర్రగొండపాలెం ఉపాధిలో..
# ఎవరి వాటా ఎంత..?

* ఎర్రగొండపాలెం ' సెగ్మెంట్ ' అక్రమార్కులకు ఉపాధి హామీ..?
* నాడు మరుగుదొడ్ల అవినీతి..నేడు ఉపాధి మరక..
* అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎర్రగొండపాలెం అధికారులెవరు..?
* దొంగ మాస్టర్లతో బెంబలెత్తిస్తున్న షాడో మేటీలు..?
* నీకు సగం..మాకు సగం..అంటున్న ఎర్రగొండపాలెం ఉపాధి హామీ..?
* ఎర్రగొండపాలెంలో ప్రతి పనికొక రేటు..ఆయన రూటే సపరేటా...?
* స్వీపర్ల కుటుంబ సభ్యుల పై దొంగ మాస్టర్లతో ఉపాధి సొమ్ము దోపిడి..?
* విశ్రాంత ఉద్యోగి కుటుంబానికి..తెల్లరేషన్ కార్డు ఎలా..మేటి ఎలా..?

బరితెగించిన ఉపాధి హామీ కార్యాలయం సిబ్బంది..?

* కోట్లాది రూపాయల ప్రజాధనం దోపిడీకి.. కారణం నేటి పాలకులే..?
* ఉపాధి అవినీతిలో పెద్దమనిషి నెల వారి వాటా ఎంత..?




బ్యూరో ఇంచార్జ్ (పి.సురేష్ బాబు) : సాక్ష్యం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల తనిఖీ బృందాల అక్రమాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి.గడిచిన నాలుగేళ్లగా సామాజిక తనిఖీల పేరుతో విచ్చలవిడిగా కమీషన్లు దండుకుంటున్నారు.లక్ష రూపాయల విలువైన పనులకు పదివేల చొప్పును వసూలు చేస్తున్నారు.అధికారులు పట్టించుకోకపోవడంతో వీరి ఆగడాలకు అంతు లేకుండా పోతుంది.దీంతో తనిఖీ బృందాలకు ఇచ్చిన మామూళ్లను సంపాదించడం కోసం కొన్నిచోట్ల ఫీల్ అసిస్టెంట్లు అక్రమాలకు పాల్పడుతున్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధిహమీ పథకం పనుల్లో జరిగే అక్రమాల గుర్తించడంలో సామాజిక తనిఖీ బృందాలది కీలకపాత్ర.లేని కూలీల పేరుతో వేతనాలు కాజేసినా.. తప్పుడు హాజరుతో అక్రమాలకు పాల్పడినా.. తక్కువ విస్తీర్ణంలో చేసిన పనిని ఎక్కువగా చూపి నిధులు నొక్కేసినా ఈ సామాజిక తనిఖీ బృందాలు గుర్తించి తగిన చర్యలకు సిఫారసు చేస్తాయి.కానీ కంచే చేను మేసినట్లుగా తనిఖీ బృందాల్లోని కొందరు అవకతవకలకు పాల్పడుతున్నారు.తనిఖీల పేరుతో ఒక్కో పంచాయతీలో అక్కడ చేసిన పనుల విలువ ఆధారంగా గరిష్ఠంగా 3 లక్షల రూపాయల వరకు క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారు.అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండ దంతో వీరి ఆగడాలు నానాటికీ పెరిగిపోతున్నాయి.

దొంగల్లా మారిన అధికారులు..ఉపాధి హామీ నిధులు హాంఫట్..!

ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ అధికారులు దొంగల్లా మారారు. ప్రభుత్వ నిధులను పక్క దారి పట్టించి అందినకాడికి దోచుకున్నారు.ఉపాధి హామీ నిధులను అధికారులు అడ్డగోలుగా బొక్కేసిన వైనం ప్రకాశంజిల్లాలో వెలుగు చూసింది. పనులు పూర్తి చేయకుండానే దొంగ బిల్లులు పెట్టుకుని లక్షలాది రూపాయలు హాంఫట్ అనిపించారు.చివరకు గ్రామస్థులు,రైతులు ఈ బాగోతం పై గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లి మరి ఫిర్యాదు చేశారు.ఉపాధిహామీ పథకం కింద పనులు చేయించకుండానే బిల్లులు పొందిన తతంగం పై గ్రామస్థులు మండిపడుతున్నారు.సొంత డబ్బులతో తమ పొలాల్లో పనులు చేయించుకుంటే అధికారులేమో ఇలా వ్యవహరించడం సిగ్గు చేటని ఫైర్ అవుతున్నారు.విషయం కాస్తా బయటకు పొక్కడంతో గత ప్రభుత్వం హయాంలో సోషల్ ఆడిట్ అధికారులకు కొందరు రైతులు ఫిర్యాదు చేశారు.అయినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది.రైతులు ఇచ్చిన ఫిర్యాదు పై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఈ నేపథ్యంలోనే కొందరు జిల్లా క్షేత్రస్థాయి అధికారులకు రైతులు ఫిర్యాదు చేయాల్సి వచ్చింది.పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన్నప్పటికీ నానాటి నుండి ఈనాటి వరకు ఫలితం శూన్యం. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఉదాంతాల పై మరికొన్ని వివరాల్లోకెళ్తే ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోగల పలు గ్రామాల్లో వలస నివారణకు పేదలకు జీవనం ముందుకు సాగేందుకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా అవినీతిమయం అన్న వాస్తవాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.ఇటీవల నగదు చెల్లింపులు చూస్తుంటే ఈ పథకం ఎంత అవినీతి మయంగా మారిందో పరాన్న జీవులకు ఉపాధి కల్పిస్తుందో బోధపడుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.చనిపోయిన కొండలు ప్రేతాత్మగా వచ్చి పనులు చేసిందా అనే అనుమానాలు కలుగక మానవు.ఇక తిరుపతయ్య అనే వ్యక్తి మూడు సంవత్సరాల నుండి మంచంలో ఉండి ఈనెల 23 మృతి చెందారు.ఈ అవినీతిని ప్రత్యక్షంగా చూసిన ప్రజల అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు.ఫీల్ అసిస్టెంట్ కుటుంబానికి చెందిన సోదరి గుంటూరులో నివాసం ఉంటున్న ఆమె పేరు పై నగదు చెల్లింపు సోదరుడు బెంగుళూరు సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పని చేస్తున్న అతని పేరు పై హాజరు కనిపిస్తే మీరు కూలీలుగా ఎప్పుడు మారారు.అంటే ఆలోచన రాకమానదు అనే ఆరోపణలు వస్తున్నాయి.ఇక గ్రామంలో ప్రతిపక్షానికి చెందిన ప్రజలకు పనికిరాకుండా కూలీలు ఎలా వస్తున్నారని ఆలోచిస్తే నీకు కొంత నాకు కొంత సమభాగాలతో పంచుకున్నట్లు ఆరోపణలు ఈ విధంగా ఉన్నాయి ఈ ఎర్రగొండపాలెం మండలంలోనే కాకుండా ప్రతి గ్రామంలో చూసినా ఉపాధి హామీ కూలీల ప్రయోజనాల కన్నా ఇతరుల ప్రయోజనాలే అధికంగా ఉన్నాయన్న అభిప్రాయాలు బహిర్గతంగానే వ్యక్తమవుతున్నాయి.ఇందులో కూడా ముఖ్యంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని ఉపాధి హామీ పథకంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి పుత్రుడు ఎలా సీనియర్ మేటి అయ్యాడో..ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికి ఎలా తెల్ల రేషన్ కార్డు వచ్చిందో..?ఇప్పటికీ సమాధానం లేని ప్రశ్న. మరొకవైపు ఇదే ఉపాధి హామీ కార్యాలయంలో స్వీపర్ల కుటుంబ సభ్యులందరికీ ప్రతిరోజు దొంగ మాస్టర్ లతో ప్రజాధనాన్ని దోచుకుంటున్న వైనం పై నోరు మెదపని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం అధికారి వింత వైఖరిపై సదరు పాత్రికేయులకు మింగుడు పడని ప్రశ్నగా మారింది.ఇంకొక వైపు ఎర్రగొండపాలెం మండలంలోని ఆర్యవైశ్య వ్యాపారుల పేర్ల పై
దొంగ మాస్టర్లు కొట్టించి,ఇందులో ప్రధాన అధికారికి,ఉపాధి సిబ్బందికి,మేటీలకు, ప్రైవేటు బ్రోకర్లు ఒక సమూహంలా ఏర్పడి
లబ్ధిదారుడికి సగం,మనందరికీ సమాన వాటాలు అన్న రీతిలో ఎర్రగొండపాలెం ఉపాధి హామీ పథకంలో ప్రజాధనాన్ని అప్పనంగా తింటున్న అవినీతి పందికొక్కులపై నీతి నిజాయితీ కలిగిన ప్రభుత్వ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ కమిటీ ఏర్పాటు చేసి,తక్షణమే వాస్తవిక ఆధారాలను బయటపెట్టి,అవినీతి పందికొక్కులను ఉపాధి హామీ కార్యాలయం నుండి బయటకు పరిగెత్తేలా కఠిన చర్యలు తీసుకోవాలంటూ సామాజిక మేధావులు వాపోతున్నారు.నేటికీ ఎర్రగొండపాలెంలో వివిధ మండల అభివృద్ధి కార్యక్రమాలలో కూడా సంబంధిత అధికారులకు చేతివాటం తడపందే యం బుక్కుల పై సంతకాలు చేయట్లేదంటూ విశ్వసనీయవర్గాల సమాచారం.ఈ తరహాలో ఉపాధి హామీ పథకంలో అక్రమార్కులు చేస్తున్న అవినీతి అక్రమాల పై రాష్ట్ర ప్రభుత్వం వద్దకు ఫిర్యాదులు పోయినప్పటికీ,స్థానిక తెదేపా ఇంచార్జి నేటికీ ఇలాంటి అవినీతి పందికొక్కులను పెంచి పోషిస్తూ ఉండడంలో అంతరార్థం ఏమిటో..?అంటూ ప్రతిపక్షాలు ఘంటపదంగా పలుమార్లు విమర్శలు చేస్తున్నప్పటికీ..అధికార ప్రభుత్వం ఇన్చార్జి నేటికీ నోరు మెదపకపోవడంతో మౌనం అర్ధాంగికారానికి సూచికగా భావించవచ్చు.



## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) : ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు.స్వతంత్ర సమరయోధులు షహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 21 న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో,అదే రోజున పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో,మార్చి 23 న ఎంజీఎం ఆసుపత్రి వరంగల్ లో ఉదయం. 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ మూడు రక్తదాన శిబిరాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత,సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్ సాధించడంలో భాగంగా 1,50,000 యూనిట్ల బ్లడ్ సేకరించడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో,భారత్ లో 28 రాష్ట్రాలు,6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్,వివిధ స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి వాలంటరీల సహకారంతో మొత్తం 150 రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.18 60 సంవత్సరాల వారు ఆరోగ్యంగా ఉన్న స్త్రీ,పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105,కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108,బొట్టు కమలాకర్ 9951751796, గజ్జెల సుమన్ 9494804438,అలువాల పృథ్వి 7993997791,ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136,మునిగాల రాంప్రసాద్ 9959966257,ఎస్కె ముస్తఫా 8639865411, ఊరటి రవికుమార్ 9885795510,మోడం రాజశేఖర్ 9000363432,మండల భూపాల్ 9955004419,అల్లాడి సాయిరామ్ 8008517442 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్,ఊరటి రవికుమార్,సృజన, జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి సాక్ష్యం.. బీసీ రిజర్వేషన్ల కు

42% రిజర్వేషన్ల సాధనకై కృషి చేస్తున్న సి.యం రేవంత్ రెడ్డి గారి కృషి చరిత్రాత్మకం:బీ.సీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలోనే కాదు పార్లమెంట్ లో కూడ ఆమోదం అయ్యే వరకు విశ్రమించేది లేదని తేల్చి చెప్పి మరోసారి తన పోరాటపటిమని చాటిన సియం రేవంత్ రెడ్డి గారు. నిరుద్యోగ యువత జీవితాల్లో వరస నోటిఫికేషన్లు పారదర్శకమైన ఫలితాల వెలువడితో బంగారు పంట పండిస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఎజెండాలని సిద్ధాంతలని పక్కన పెట్టి బీ.సీ రిజర్వేషన్ల పెంపు కి ఆమోదం తెలిపిన నాయకులకి కృతజ్ఞతలు సోమవారం అసెంబ్లీ లో బీ.సీలకు స్థానిక, విద్య ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లకు సంబందించిన బిల్లులకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదానికి కృషి చేసిన సి.యం రేవంత్ రెడ్డి గారికి మరియు ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలన్న గారికి ధన్యవాదములు ... తెలియజేసినారు తెలియచేసిన వారిలోనాగుల ఆనంద్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు మరియు అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు



## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం




కోదాడ మార్చి 20 (సాక్ష్యం) మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం లభించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కోదాడ మండల ఉపాధ్యక్షులు సురవరపు వంశీ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ పోరాటానికి అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు . ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర సబ్ కమిటీ చైర్మన్ భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పులి తిరుపతి, బాబు, పులి ప్రవీణ్, పులిసుందర్రావు, పున్నయ్య, ఇస్సాకు మైసయ్య ,నాగ శేఖర్, రమేష్, గురవయ్య, శ్రీను ,రవీందర్, రంగయ్య, వీరబాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన ఎస్.ఎన్.డి. పి అధికారులు




బోయిన్ పల్లి మార్చి 20 (సాక్ష్యం న్యూస్)మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సి.కాలనీ మెయిన్ రోడ్డు నుండి డాక్టర్ కృష్ణ నగర్ మీదుగా వెళ్లి బండ చెరువులో కలిసే విధంగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి ఒక కోటి డెబ్బై లక్షలు ఎమ్మెల్యే చొరవతో మంజూరైన సంధర్భంగా త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని ఎమ్మెల్యేకు అధికారికంగా తెలియజేసిన ఎస్.ఎన్.డి.పి. ఏ.ఈ.ఈ వశిష్ఠ, డిప్యూటీ ఈ.ఈ సందీప్.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాధనంతో ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రతి ప్రాజెక్టు యొక్క నాణ్యత ప్రమాణాలను అధికారులతో పాటు స్థానికులు కూడా పర్యవేక్షించినప్పుడే, ప్రజలకు ప్రయోజనం జరుగుతుందని, కట్టడాలు కూడా పకడ్బందీగా ఉంటాయని చెప్పారు. మౌలాలి బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు త్వరలో ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్టు పనులను ప్రతి రోజు పర్యవేశించాలని కోరారు.ఈ కార్యక్రమంలోజె. ఏ.సి.వెంకన్న, అమీణుద్దీన్, భాగ్యానంద్ రావు, నవాబ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని ఇవ్వాలి

సాక్ష్యం న్యూస్ సదాశివపేటసంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం రాష్ట్ర బడ్జెట్లో విద్యా, వైద్య రంగాలకి అధికంగా బడ్జెట్ కేటాయించి, ప్రజలకు మేలు చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ సంగారెడ్డి జిల్లా నాయకులు శరత్ కుమార్ డిమాండ్ చేశారు. తమ పార్టీ ప్రధాన ఎజెండా ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించడమే అని స్పష్టం చేశారు. కార్పొరేటర్ విద్య, వైద్యంతో ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని శరత్ కుమార్ వెల్లడించారు.

## శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం పూజలు అందుకున్న ఆంజనేయ స్వామి



సాక్ష్యం న్యూస్ సదాశివపేటసంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీకృష్ణ నగర్ కాలనీలో శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు వార్షికోత్సవం లో భాగంగా మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులను ఆదేశించి ప్రవచనాలు బోధించారు శ్రీ మాడుగుల సరస్వతి శర్మ ఆధ్వర్యంలో వైదిక నిర్వహణ నిర్వహించారు జిటిఆర్ డెలివరీ డే జంగం సాగర్ మున్నూరు మాచందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇంట్లో ఉంటే ఇవి ఫంక్షన్స్‌కు వెళితే అవి ఈ ఔట్ ఫిట్స్‌తో సమ్మర్‌లో కూల్‌గా ఉండండి



ఎండాకాలం అనగానే మన శరీరం నుంచి కారిపోతున్న చెమట, చికాకు, ఉక్కబోత, కాలు బయటపెట్టాలంటేనే ప్రజలు జంకే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సందర్భాల్లో ఎండ నుంచి తట్టుకోవడానికి ఎలాంటి దుస్తులు ధరించాలో నిపుణులు సూచనలు చేస్తున్నారు.నిపుణుల సూచనలు ఇవే : వేసవిలో శరీరానికి గాలి తగిలే దుస్తులను వాడాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాటన్ దుస్తులు ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి. గాలిని ఇస్తూ శరీరాన్ని సమతుల్య స్థితిలో ఉంచుతాయి. చెమట పట్టకుండా చేస్తాయి. తద్వారా పిల్లల ఆరోగ్యం బాగుండటానికి దోహదం చేస్తుంది. వేసవి కాలంలో ప్రత్యేక ఫ్యాబ్రిక్ కాటన్ ఉపయోయోగించాలి. ఈ తరహా వస్త్రం చెమటను పీల్చుకుని శరీరానికి గాలి తగిలే విధంగా చేస్తుంది. వదులుగా, శరీరానికి పక్కాగా ఎంపిక అయ్యేలా దృష్టి పెడితే సమస్యే ఉండదు. ఈ వేసవిలో తక్కువ బరువు కలిగిన దుస్తులు వేసుకుంటే మంచిది. కాటన్తో పాటు లెనిన్, లాన్, రేయాన్, జెర్సీ దుస్తులు ఈ సీజన్లో అనువైనవని నిపుణులు చెబుతున్నారు.శుభకార్యాలకు వెళ్లేటప్పుడు : ఏదైనా శుభకార్యాలకు వెళ్లాల్సి వస్తే చందేరి సిల్క్, మట్క సిల్క్, కశ్మీరీ సిల్క్, క్రేప్ సిల్స్ వంటివి అయితే బాగుంటుందని నిపుణులు అంటున్నారు. మహిళలు ఇంట్లో ఉండేటప్పుడు ప్రింటెడ్ కాటన్ చీరలు, హ్యాండ్లూమ్ చీరలకు ప్రాధాన్యత ఇస్తే మేలని సూచిస్తున్నారు. వేసవి కాలంలో రంగు దుస్తుల జోలికి వెళ్లకపోవడం మంచిది. రంగువి వేడిని గ్రహిస్తాయి. తెలుపు రంగు లేదా తేలిక పాటి రంగులు గల వస్త్రాలను ఎంపిక చేసుకుంటే మేలు.చిన్న పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలి : చిన్నారులకు కాలానికి అనుగుణంగా దుస్తులు వేయాలి. ఫ్యాషన్ డిజైన్స్, ఎక్కువ రంగులు కలిగిన దుస్తులు వేసవి కాలంలో మంచిది కాదు. కొన్ని రకాల ఫ్యాన్సీ దుస్తులను అక్రిలిక్ పెయింటింగ్స్ వేస్తారు. ఇలాంటి దుస్తులతో కొంత మందిలో అలెర్జీలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. నెల వయసు గల పిల్లలకు డిస్పోజబుల్ దుస్తులకు బదులుగా కాటన్లో దుస్తులు ధరిస్తే చాలా మంచిది. పిల్లల కాళ్లకు, చేతులకు కాటన్ గౌడుగులు ధరిస్తే మంచింది.

## సీఎంచిత్రపటానికి ఎమ్మెల్యే క్షీరాభిషేకం




నారాయణఖేడ్ నియోజకవర్గం_మార్చ్ 20(సాక్ష్యం న్యూస్) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం పరిధిలోని ఎమ్మెల్యే గారికి క్యాంపు కార్యాలయంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన *గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ వలన ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మరియు వారికి ఉద్యోగం పట్ల మరియు విద్య, రాజకీయ రంగాలలో వారికి ఈ రిజర్వేషన్ ఎంత ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గారు అన్నారు, ఎస్సీ వర్గీకరణ ద్వార కూడా అనేకమంది యువకులకు మరియు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గారు అన్నారు, భారతదేశం మొత్తంలో ఏ రాష్ట్రం మరియు ఏ ప్రభుత్వం చేయని ఒక గొప్ప చరిత్రలో నిలిచిపోయే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలపడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు బిసి సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు,మహిళా నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వం ఒక వరం దత్తత మరో మార్గం




చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు
డాక్టర్ పరికిపండ్ల అశోక్

సాక్ష్యం న్యూస్ మార్చి 20 దంతాలపల్లి ప్రతినిధిచట్టవిరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని,చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన మరియు తీసుకున్న వారికి మూడు సంవత్సరాల కారాగార శిక్ష తో పాటు లక్ష రూపాయల జరిమానా పడుతుందని,ఏ ప్రయోజనం కోసమైనా ఒక బాలుడు కానీ బాలిక ను అమ్మటం కానీ,కొనడం కాని జరిగితే వారికి ఐదేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించబడుతుందని చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. గురువారం ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దంతాలపల్లి లో అక్రమ దత్తత పై ముద్రించిన కరపత్రాలను పోలీస్ స్టేషన్ ఆవరణలో హెడ్ కానిస్టేబుల్ నరసయ్యతో తోకలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా:అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం చట్టాలు సులభతరంగా మారాయని, క్రమ పద్ధతిలో దత్తత మార్గాన్ని సులభతరం చేసుకోవచ్చని, సంబంధిత అధికారులను సంప్రదించి ప్రజలు సురక్షితంగా స్వేచ్ఛగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఉమెన్ కానిస్టేబుళ్లు స్వాతి, సుమతి, స్వప్న ,మరియు కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలమ్మ గుడిని ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు




ఘటనా స్థలాన్ని పరిశీలించిన స్థానిక ఎస్సై పి.రాజు

సాక్ష్యం న్యూస్ మార్చి 20 దంతాలపల్లి ప్రతినిధి దంతాలపల్లి మండలంలో ఎల్లు రాఘవయ్యకు మండల కేంద్రంలో దంతాలపల్లి శివారులో బొడ్లాడ స్టేజి వద్ద 432/1 సర్వే నెంబర్ గల వ్యవసాయ భూమిలో ఉప్పలమ్మ గుడిని ఏర్పాటు చేసుకొని ప్రతి ఏటా తల్లికి పూజలు చేసేవారని ఆల్రెడీ ఆ భూమి కోర్టు వివాదంలో ఉండగా 2019లోనే కోర్టు జడ్జిమెంట్ వచ్చిందని వారు 2023లో ఉప్పలమ్మ దేవతని పెట్టుకున్నారని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఉప్పలమ్మ గుడిని ధ్వంసం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేయగా అప్పుడు కేస్ అయిందని అన్నారు.ఆ తరువాత 2024లో ఉప్పలమ్మ దేవతను మళ్ళీ పెట్టుకున్నామని అదే క్రమములో ఇప్పుడు 2025లో మార్చి21శుక్రవారం రోజున ఉప్పలమ్మ దేవతను పెట్టుకోవడానికి సిద్ధంకాగా బుధవారము రాత్రి ఉప్పలమ్మ గుడిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కూలగొట్టడం జరిగిందని ఎల్లు రాఘవయ్య స్థానిక పోలీసుకు వెళ్ళి ఫిర్యాదు చేయగా గురువారం దంతాలపల్లి ఎస్ఐ పిల్లల రాజు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## రెండేళ్ల చిన్నారికి సెపరేట్‌గా రేషన్ కార్డు

తల్లిదండ్రులకు మాత్రం రాలేదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డుల్లో గందరగోళం నెలకొంది. రెండేళ్ల చిన్నారులకూ ప్రత్యేకంగా రేషన్ కార్డులు జారీ చేసిన తీరు ఆశ్చర్యపరుస్తుంది. గతంలో అయిదేళ్లు దాటిన చిన్నారుల పేర్లను మాత్రమే తల్లిదండ్రుల కార్డులో చేర్చేవారు. ఇప్పుడు పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. పిల్లల పేర్లను పాత రేషన్ కార్డులో చేర్చాలని తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకుంటే, అధికారుల తప్పిదంతో నేరుగా పిల్లలకు కొత్త కార్డు అందజేసింది. వారికి రేషన్ కోటా కూడా మంజూరైంది. కానీ రేషన్ డీలర్లు పంపిణీ చేయాలా వద్దా అనే సందిగ్ధంలో పడ్డారు.
లర్లకు ఆదేశాలు : గ్రామాల్లో రేషన్ డీలర్లు కార్డులు మంజూరైన కొంత మందికి పంపిణీ చేయగా, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చిన్నారులకు బియ్యం పంపిణీ చేయొద్దంటూ డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మరింత ఆందోళన నెలకొంది. కార్డులు కొనసాగుతాయా? లేక వాటిని నిలిపేస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇటిక్యాలకు చెందిన రెండేళ్ల చిన్నారి ప్రసన్నకు కొత్త రేషన్ కార్డు ఇచ్చారు. వాస్తవంగా చూస్తే ప్రసన్న తల్లిదండ్రులకు ఇంతవరకు రేషన్ కార్డే లేదు. కుటుంబం మొత్తం కార్డు కావాలంటూ తల్లిదండ్రులతో పాటు చిన్నారి పేరును కూడా దరఖాస్తు ఫారంలో చేర్చి అప్లై చేసుకున్నారు. రేషన్ కార్డు తల్లిదండ్రులకు ఇవ్వకుండా నేరుగా చిన్నారి పేరుపై మాత్రమే ఇచ్చారు. జిల్లాలో ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి సంఘటనలు చాలా గ్రామాల్లో చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.
లోపం ఇక్కడే : కొత్తగా పెళ్లయిన వారు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి రాలేదు. ఎందుకంటే దరఖాస్తు చేసుకున్న వారి పేరు గతంలో ఎక్కడా రేషన్ కార్డులో ఉండకూడదు. ఒకవేళ ఉంటే కొత్త రేషన్ కార్డు మంజూరు కాదు. ముందుగా పాత కార్డులో పేరు తొలగించుకుని, మళ్లీ కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే కార్డులిచ్చారు. అసలు విషయం తెలియక కార్డులు రాలేదంటూ అవగాహన లేని గగ్గోలు పెడుతున్నారు. దీనిపై అధికారులు గ్రామాల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అవగాహన లేకపోవడంతోనే ఇష్టానుసారంగా రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నారు.


ఆహార భద్రత కార్డు
తెలంగాణ ప్రభుత్వం
FSC Ration Card Search
New Ration Card No : 369230383091
Application No : 10037902
Head of the Family : XXXXXXXXX
Gas Connection : No
FSC Reference No :
SKS Form No :
District :
Consumer No :
Card Type : FSC
Office Name :
IMPDS Status : No
Application Status
FPShop No
K PRASANNA

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, బోయిన్ పల్లి మార్చ్ 20 (సాక్ష్యం న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన అందరు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన నలుగురు లబ్ధిదారులు చెక్కులను అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్హులైన వైష్ణవ దేవి కి 14.000, కిరణ్ లోయకు 60.000, శ్రీదేవి కి 60.00, ఎలోన్ కు 36.000ల చెక్కులను ఎమ్మెల్యే గురువారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్ తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన మేక మల్లేశం



సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా బ్యూరోజనగామ జిల్లా మద్దూరు మండల కేంద్రంలో గురువారం రోజు కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం గారు. కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి గారు జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి గారు జనగామ టౌన్ అధ్యక్షులు లింగల నర్సింహారెడ్డి. బుచ్చి రెడ్డి. సిద్దులు. మద్దూర్ మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూరుగు రాజు . బూరుగు సంజీవులు మద్దూర్ సోషల్ మీడియా ఇంచార్జ్ నీల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు వేసుకునే విషయంలో అన్నదమ్ములు గొడవ

ఇద్దరిని రిమాండ్ తరలించిన పోలీసులు



సాక్ష్యం న్యూస్,శివంపేట. శివంపేట్ మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో రెండు గంటల సమయంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య అతని తమ్ముడు బిక్షపతికి బోరు వేసుకునే విషయంలో ముందు రోజు రాత్రి గొడవ జరిగింది. బాలయ్య బోరు వేసుకోకుండా దారి యందు నీళ్లు పెట్టినాడని దానిపై ఇరువురికై గొడవ జరిగి ఎవరి ఇంటికి వారు వెళ్ళినారు కానీ బిక్షపతి తన ఇద్దరు కొడుకులైన ప్రసాద్ మరియు రాజులను రాత్రి అందాజా రెండు గంటల సమయంలో పిలిపించు కొని వీరు ముగ్గురు కలిసి బాలయ్య ఇంట్లోకి అక్రమంగా చొరబడి ఇటుక పేల్లలు మరియు ఇనుప రాడులతో విచక్షణారహితంగా బాలయ్య మరియు తన భార్య మరియు తన ఇద్దరు కొడుకులు కోడలు తలపై మరియు కాళ్లు చేతులపై కొట్టి చంపడానికి ప్రయత్నించినారని శివంపేట పోలీస్ స్టేషన్ లోని ఎస్సై మధుకర్ రెడ్డికి దరఖాస్తు ఇవ్వగా దానిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులైన బిక్షపతి మరియు అతని కుమారులు ప్రసాద్ రాజులను అరెస్టు చేసి మెదక్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపించడం జరిగింది. శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

## దశ దిన కర్మకు హాజరు అయిన డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 సాక్ష్యం న్యూస్బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ అనెపురం రెవెన్యూ గ్రామ పంచాయతీ యలమంచిలి తండా లో ఇటీవల స్వర్గస్థులు అయిన బాణోత్ లాలమ్మ దశ దిన కర్మ కు హాజరు అయి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి చిత్ర పటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సద్గురువు సేవాలాల్ మహారాజ్ , సప్త భవాని మాతల మనోధైర్యం ప్రసాదించాలి అని కోరారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ భద్రు నాయక్, వీరన్న నాయక్, శ్రీను నాయక్, అమ్మ అయిన లాల్లమ్మ , తొలిదశ అనెపురం రెవెన్యూ గ్రామ నాయకులు బాణోత్ భావ్ సింగ్ సతీమణి .ఈ కార్యక్రమం లో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్, బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ మోహన్ నాయక్ , తండా నాయకులు భీమా నాయక్,సిరి నాయక్, లాలు నాయక్ , కీరు నాయక్,చందు నాయక్, రామ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# ఎండ నుంచి చర్మాన్ని కాపాడతాయి

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు.

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు. అందులో ఉండే కొన్ని రకాల పోషకాలు, సమ్మేళనాలే చర్మంపై ఎండ పడినప్పుడు కందిపోకుండా కాపాడతాయట. మరి ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా..?

ఈ పండ్లు..

ఎండ కారణంగా చర్మం కందిపోకుండా ఉండడానికి పండ్లు ఎంతగానో సహకరిస్తాయి. ముఖ్యంగా దానిమ్మ, స్ట్రాబెర్రీ, జామ.. వంటి పండ్లలో ఉండే పోషకాలు ఇందుకు బాగా దోహదం చేస్తాయి. దానిమ్మలో పుష్కలంగా లభించే ఎల్లాజిక్ ఆమ్లం సూర్యరశ్మి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు మేనుపై పడకుండా అడ్డుకుంటుంది. అలాగే చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇక స్ట్రాబెర్రీలో అధికంగా లభించే విటమిన్ సి కూడా ఈ సమస్య దరిచేరకుండా కాపాడుతుంది. అలాగే బ్లూబెర్రీ, రాస్బెర్రీ.. వంటివి కూడా ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంలో సమర్థంగా పనిచేస్తాయి. ప్రస్తుతం ఏ కాలంలోనైనా విరివిగా లభించే జామ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంతో పాటు చర్మ క్యాన్సర్, ఇతర మేని సంబంధిత సమస్యలు రాకుండా సంరక్షిస్తాయి. వీటితో పాటు పుచ్చకాయ, కివీ, యాపిల్.. వంటి పండ్లూ చర్మానికి ఎండ నుంచి రక్షణ కల్పిస్తాయి.

గ్రీన్ టీ తాగుతున్నారా?

గ్రీన్ టీ.. అధిక బరువు సమస్యతో బాధపడేవారు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేవారు ఈ టీ తాగుతుంటారు. ఇందులో ఉండే పోషకాలు ఆరోగ్యం, ఫిట్నెస్పరంగా దోహదం చేయడం మాత్రమే కాదు.. ఎండ నుంచి చర్మానికి తగిన రక్షణ సైతం కల్పిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఉండే ట్యానికామ్లం, ఇతర సమ్మేళనాలు ఎండ కారణంగా చర్మం కందిపోకుండా కాపాడతాయి. కాబట్టి గ్రీన్ టీ తాగే వారిలో సన్బర్న్ సమస్య చాలా తక్కువగా ఉంటుందంటున్నారు శాస్త్రవేత్తలు.

టొమాటోతో టాటా..

మార్చితో మొదలయ్యే ఎండలు దాదాపు జూన్ వరకూ కొనసాగుతాయి. ఈ మూడునాలుగు నెలల పాటు చర్మాన్ని ఎండ నుంచి సంరక్షించుకోవాలంటే కొద్దిగా ఆలివ్ నూనెలో పావు కప్పు టొమాటో పేస్టు కలుపుకొని రోజూ తీసుకోవడం వల్ల ఎండ వల్ల చర్మం కందిపోకుండా జాగ్రత్తపడచ్చు. ఎందుకంటే టొమాటోలో ఎక్కువగా లభించే లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి అధిక సమయం రక్షణ కల్పిస్తుంది. అంతేకాదు.. ఈ రెండు పదార్థాలూ ఆరోగ్యానికీ ఎంతో మంచివి.

ఆలూతో..

బంగాళాదుంప.. దీంతో చేసిన వంటకాలంటే చాలామందికి ఇష్టం. అయితే ఇది సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడడంలో బాగా సహకరిస్తుంది. ఇది మేనిమెరుపుకీ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే పిండి పదార్థాలు ఎండ వల్ల చర్మం కందిపోకుండా రక్షిస్తాయి. ఈ క్రమంలో బంగాళాదుంపను మెత్తగా చేసుకొని చర్మంపై ఎండ తగిలే ప్రదేశంలో రాస్తే సరి..!

## పోషకాల ఖర్జూరాలు.. అందుకే ఎంతో మేలు!

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చు.

ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం.

ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్, క్యాలరీలు తక్కువగా.. ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి.. బరువు అదుపులో ఉంచుకోవచ్చు.

ఖర్జూరం పండ్లలో యాంటీఆక్సిడెంట్ల రూపంలో ఉండే విటమిన్ 'ఎ' కంటికి చాలా మంచిది. ఈ పండు వల్ల రేచీకటి, ఇతర కంటి సమస్యలు కూడా దూరమవుతాయి.

క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్.. వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి.. మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

ఖర్జూరాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.. బాగా సన్నగా ఉండి బరువు పెరగాలనుకునే వారికీ మంచి ఫలితాన్నిస్తాయి.

ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు.

మలబద్ధకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.

ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి.

ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఖర్జూరాలు తమ వంతు పాత్ర పోషిస్తాయి.

మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రం సరిగ్గా రాకపోవడం.. మొదలైన సమస్యలతో బాధపడేవారు ఖర్జూరం తినడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# సన్‌ఫ్లవర్ గింజలతో.. కొత్త మెరుపు!



చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.

### చర్మం శుభ్రపడటానికి..

సన్ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొందడానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారుచేసుకోవాలి. దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్లో భద్రపరుచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని, మెడను రుద్దుకొంటూ ఉంటే.. చర్మం శుభ్రపడటంతో పాటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.

### పొడిబారిన చర్మానికి..

పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటల పాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరుచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్న మురికిని తొలగిస్తుంది. చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

### మిశ్రమ చర్మతత్వం ఉంటే..

మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో తయారుచేసి పెట్టుకొన్న సన్ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి.

దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్వాటర్ కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తుడుచుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతో పాటు.. చర్మం సైతం అందంగా కనిపిస్తుంది.

# కిడ్డీపూల్.. ఇలా శుభ్రం చేయాలట!



స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు.స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయని చెబుతున్నారు.

పూల్ని శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లల విసర్జితాల వల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవుతుంది. కాబట్టి పూల్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

బ్లీచ్తో..

కిడ్డీపూల్ని బ్లీచ్, బోరాక్స్తో శుభ్రం చేయచ్చు. బ్లీచ్ దుస్తులపై పడే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్రూమ్స్, కిచెన్ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే దీనికి క్లోరిన్ కూడా కలపచ్చు.

ప్రతివారం కిడ్డీపూల్ని శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీ పూల్స్లో అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్ని ఏర్పాటు చేయచ్చు.


తీసుకోవాల్సిన జాగ్రత్తలు

శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. ఈ క్రమంలో పూల్ సరఫరా చేసే కంపెనీ సూచనలు పాటిస్తే మంచిది.

పిల్లలు పూల్లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం.

స్విమ్మింగ్కు ముందు పూల్ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.

ఒకవేళ నీరు మురికిగా ఉంటే.. ఆ నీటిని పారబోసి, పూల్ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి.



# లక్షల జీతం వద్దనుకుని.. చీరల వ్యాపారం ప్రారంభించి..!



సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్షీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది.సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్షీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది. కొన్నాళ్లు ఎంతో ఉత్సాహంగా విధుల్లో కొనసాగింది. అయితే ఒకానొక సమయంలో తన ఉద్యోగంలో అసంతృప్తికి లోనైన ఆమె.. తన అంతిమ లక్ష్యం ఉద్యోగం కాదు, వ్యాపారమన్న విషయాన్ని గ్రహించింది. నెల తిరిగేసరికి లక్షలు కురిపించే ఉద్యోగాన్ని వదిలేస్తానంటే అందరూ వారించారు. అయినా వాళ్ల మాటలు పట్టించుకోకుండా వ్యాపారంలోకొచ్చి పలు సవాళ్లూ ఎదుర్కొందామె. అయినా స్వీయ నమ్మకమే తన వ్యాపారాన్ని నిలబెట్టిందంటోన్న రాధిక.. తన వ్యాపార ప్రయాణాన్ని ఓ షార్ట్ వీడియో రూపంలో ఇటీవలే ఇన్స్టాలో పంచుకుంది. ప్రస్తుతం అది వైరలవుతోంది.

### ఐఐటీల్లో చదవాలని..!

గురుగ్రామ్కు చెందిన రాధికది మధ్యతరగతి కుటుంబం. చిన్నతనం నుంచి చదువు, ఇతర వ్యాపకాల్లో చురుగ్గా ఉండే ఆమె.. స్కూలింగ్లోనే ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్లో చక్కటి ప్రతిభ కనబరిచిన ఆమె.. ఐఐటీరూర్కీలో 'బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్' పూర్తిచేసింది. ఇందులో టాప్2 ర్యాంకు సాధించిన రాధిక.. ఆపై 'ఐఐఎంఅహ్మదాబాద్'లో ఎంబీఏ చదివింది. తాను కోరుకున్నట్లుగానే మాస్టర్స్ చదివే క్రమంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్లోనే ప్రముఖ సంస్థలో ఉద్యోగం సంపాదించిందామె. మంచి ఉద్యోగం, లక్షల్లో జీతం.. ఇలా చిన్న వయసులోనే తన లక్ష్యాన్ని చేరుకోవడంతో ఆమె సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఇదే ఉత్సాహంతో ఉద్యోగంలో చేరింది రాధిక.

### 'వ్యాపారమా? వద్ద'న్నారు!

'తానొకటి తలిస్తే.. దైవం మరొకటి తలచినట్లు..' నచ్చిన ఉద్యోగంలోనే చేరినా, లక్షల కొద్దీ జీతం అందుకుంటున్నా.. రోజులు గడిచే కొద్దీ ఉద్యోగంపై ఆసక్తిని క్రమంగా కోల్పోయింది రాధిక. దాంతో తన అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించిందామె. అయితే నిత్యం సవాళ్లను ఎదుర్కోవడానికి ఇష్టపడే ఆమె.. సవాళ్లతో కూడిన వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలనుకుంది.'నచ్చిన ఉద్యోగంలో చేరాక కొన్నాళ్లు ఉత్సాహంగానే అనిపించింది. కానీ తర్వాత్తర్వాత నా అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించా. ఏదో తెలియని అసంతృప్తి వెంటాడేది. అయితే నేనో పెద్ద శారీ లవర్ని. ఈ ఇష్టాన్నే వ్యాపారంగా ఎందుకు మలచుకోకూడదు? అని ఆలోచించా. ఈ క్రమంలోనే ఉద్యోగం వదిలేసి చీరల వ్యాపారం చేస్తానంటే అటు మా ఇంట్లో వాళ్లు, ఇటు స్నేహితులు ఎవరూ ఒప్పుకోలేదు. బంగారం లాంటి ఉద్యోగం వదిలేసి చీరలు అమ్ముతావా? అందులో నష్టం వస్తే ఏం చేస్తావ్? అంటూ నిరాశపరచాలని చూశారు. అయినా ధైర్యం చేశా.. అలా 2023లో అనోరాపేరుతో ఓ శారీ బ్రాండ్ని ప్రారంభించా..' అంటూ తన వ్యాపార ప్రయాణం ప్రారంభమైన తీరు గురించి చెబుతోంది రాధిక.

### లైట్వెయిట్ శారీస్.. మా ప్రత్యేకత!

సాధారణంగా వ్యాపారమంటేనే సవాళ్లతో కూడుకున్నది. పైగా నష్టాలొచ్చినా నిలదొక్కుకునే ధైర్యం ఉండాలి. ఈ ధైర్యంతోనే తన శారీ లేబుల్ని ప్రారంభించిన రాధిక మొదట్లో పలు ఒడిదొడుకుల్నీ ఎదుర్కొంది. అయినా అక్కడే ఆగిపోకుండా.. పట్టుదలతో ముందుకు సాగిందామె.'ఎందుకో తెలియదు కానీ.. మహిళలు వ్యాపార రంగంలో రాణించలేరన్న అభిప్రాయమే ఈ సమాజంలో ఎక్కువగా ఉంది. ఇలా ఎదుటివారి మాటలు విన్నప్పుడు మొదట్లో నా శక్తిసామర్థ్యాలపై నాకే సందేహం కలిగింది. అసలు నేను సరైన దారిలోనే వెళ్తున్నానా? నా చీరలు ఈతరం అమ్మాయిలకు/మహిళలకు నచ్చుతాయా? అనిపించేది. అయితే వాళ్ల అభిరుచులేంటో తెలుసుకొని చీరలు రూపొందించడం ప్రారంభించాక.. ఈ అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. క్రమంగా నా బ్రాండ్కు ఆదరణ పెరిగింది. ఈ తరం మహిళలు ఆయా ప్రత్యేక సందర్భాల్లో ధరించేలా విభిన్న చీరలు రూపొందిస్తున్నా. పండగలు, పెళ్లిళ్లు, పెళ్లి వేడుకలు, ఆఫీస్ పార్టీలు, నైట్పార్టీస్.. ఇలా విభిన్న అకేషన్స్ కోసం సంప్రదాయ, మోడ్రన్ శారీస్ డిజైన్ చేస్తున్నాం. అలాగే టై అండ్ డై, హ్యాండ్ ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ, ప్రింటెడ్ తరహా చీరలు కూడా మా వద్ద లభిస్తున్నాయి. చీరకట్టుతోనూ ఈ తరం మహిళలకు సౌకర్యాన్ని అందించడమే మా లేబుల్ ప్రత్యేకత! అందుకే మా దగ్గర రూపొందించే లైట్ వెయిట్ శారీస్ని ఎక్కువమంది మహిళలు ఇష్టపడుతున్నారు..' అంటూ తన వ్యాపారం గురించి చెబుతోంది రాధిక. ఎన్ని సవాళ్లు ఎదురైనా నచ్చిన పని చేయడంలో సొంతమయ్యే సంతృప్తి అత్యధిక జీతం అందుకునేటప్పుడూ కలగదని చెబుతోన్న ఈ యంగ్ ఆంత్రప్రెన్యూర్.. తమ అభిరుచులకు తగినట్లుగా కెరీర్ని ఎంచుకున్నప్పుడే రాణించగలం అని చెబుతోంది.

# ఓటర్ జాబితా రూపకల్పన

## రాజకీయ పార్టీల సహకారం అందించాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

ములుగు ప్రతినిధి మార్చి 20 సాక్ష్యం న్యూస్

ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన సూచించారు.గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1324 దరఖాస్తు లు రాగా 1172 విచారణ పూర్తి చేశారని, 152 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 290 రాగా 94 విచారణ జరిగిందని 196 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 1295 దరకాస్తులు వచ్చాయని వాటిలో 1061 విచారణ పూర్తి కాగా 234 పెండింగ్ ఉన్నాయన్నారు.




కరెక్షన్స్ కొరకు 1257 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 916 విచారణ పూర్తి కాగా 341 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఎజెంట్లును నియమించి జాభితా అందచేయాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ తదుపరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి, ప్రతి అర్హుడు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహశీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు

## వరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న

ములుగు ప్రతినిధి మార్చి 20 సాక్ష్యం న్యూస్

తెలంగాణ ఆర్టీసీ వరంగల్ 2 డిపో లాజిస్టిక్ ద్వారా భక్తుల ఇంటికి భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకొనే అవకాశం కల్పించినట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి జోత్స్న గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు.



భక్తులు తలంబ్రాల కొరకు ఏటూరు నాగారం బస్టాండ్ కంట్రోలర్ చల్లా శ్రీనివాసు 9441991706 బుక్ చెసుకొని రశీదు తీసుకోవాలన్నారు సీతారాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. సీతారాముల కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సీతారాముల ఆశీస్సులు పొందగలరని కోరారు..

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్(144 సెక్షన్) అమలు

## జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి, ఐపీఎస్

ములుగు ప్రతినిధి మార్చి 20 సాక్ష్యం న్యూస్

నేడు 21 వ తేది నుండి ఏప్రిల్ నెల 04 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి డా. శబరిష్.పి ఐపీఎస్ తెలిపారు. ములుగు జిల్లాలో 08 మండలాలలో 21 పరీక్షా కేంద్రాలలో 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా



కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

ములుగు ప్రతినిధి మార్చి 20సాక్ష్యం న్యూస్

అక్రమ బెట్టింగ్ యాప్స లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్టరిత్య కఠిన చర్యలు తప్పవుని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్ ఐపీఎస్ హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ లను ప్రమోట్ (ప్రోత్సాహించే) వారి సమాచారం జిల్లా పోలీసులకు అందించండి యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్



యాప్‌లకు అలవాటు పడి, సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి, డబ్బులు కోల్పోయి అప్పులపాలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స లలో బెట్టింగ్ లకు పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువత దీనిపై ఆసక్తి చూపుతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్ఫ్లుఎన్సర్లు పై, కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫేక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని, గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ఎవరిపైనా ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదని, జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ప్రక్కల ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్ నందు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.

# యువ ఉత్సవ కార్యక్రమంలో యువత పాల్గొనాలి

## నెహ్రూ యువ కేంద్రం వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్

ములుగు ప్రతినిధి, మార్చి 20, సాక్ష్యం న్యూస్ :

ఏటూర్ నాగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈనెల 25న నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన



ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ పోస్టర్ రిలీజ్ చేసి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 25న ములుగు జిల్లాలోని యువతీ యువకులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు పోటీల వివరాలుయంగ్ రైటర్స్ .యంగ్ ఆర్టిస్ట్ ఫోటోగ్రఫీ ఉపన్యాసం సంస్కృతిక జానపద నృత్యం( గ్రూప్)సైన్స్ ఎగ్జిబిషన్ గ్రూప్ వ్యక్తిగత దీనిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ ప్రాన్ అనే అంశము పైన ఈ పోటీ లలో పాల్గొనాల్సి ఉంటుందని. అయితే గ్రూప్ ఫోక్ డాన్స్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో పంచ్ ప్రాన్ అంశం వర్తించదు. ఉత్సాహమైన ఫోటోగ్రాఫర్లు అదే రోజు తమ తమ చేరవాణి, వారు తెచ్చుకున్న మొబైల్ కెమెరాల తో పోటీ ప్రదేశంలో ఇచ్చిన థీమ్స్ ని ఫోటోలు తీసి చూపించడం జరుగుతుందని. దానినీ వివరించాల్సి ఉంటుందని. తెలియజేశారు. గ్రూప్ ఫోక్ డాన్స్ లో కనీసం పదిమంది ఉండాలి మరియు సైన్స్ మేల గ్రూప్ లో అత్యధికంగా 5 మంది మాత్రమే కలిగి ఉండాలి. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ, తృతీయ నగదు బహుమతి తోపాటు ప్రశంస పత్రం అందజేయడం జరుగుతుంది అని తెలియజేశారు. కావున ములుగు జిల్లాలోని యువజన సంఘాలు మరియు కళాశాల విద్యార్థులు తమ యొక్క పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలియచేశారు. పూర్తి వివరాల కొరకై 9908069469 9502449469 గల నెంబర్లకు తెలియజేయగలరని ఈ ప్రకటన లో కోరారు

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం .

## విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 20 ,(సాక్ష్యం న్యూస్),

పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితానికి తొలిమెట్టు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు . గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో ప్రాధాన్యత గల పదవ తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో 73 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 73 మం ది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారనీ తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిళ్లను పోస్టా ఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశామన్నా రు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు తెలిపారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు.

# క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలి

ములుగు ప్రతినిధి మార్చి 20సాక్ష్యం న్యూస్

క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలని డిఎంహెచ్వో గోపాల్ రావు అన్నారు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాను సారము ములుగులోని రోడ్డు భవనాల అతిథి గృహ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శిక్షకుల " సికిల్ సెల్ ఎనీమియా అవేర్నెస్ ట్రైనింగ్ "శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని వచ్చిన ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్ల ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, గిరిజనులలో అనువంశికత వల్ల కలిగే సికిల్ సెల్ రక్తహీనత మీద, గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి, ప్రజలకు సికిల్ సెల్ వ్యాధి పట్ల చైతన్యవంతులను కావించినప్పుడే 2047 సంవత్సరం నాటికి సికిల్ సెల్ రక్తహీనతను, అంతమొందించవచ్చని డిఎంహెచ్వో పిలుపునిచ్చారు సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి అనువంశికంగా సంక్రమింపచేసే వ్యక్తుల వివాహాల వల్ల కలిగే సంతానం సికిల్ వ్యాధికి గురికాకుండా, ఆ కుటుంబానికి తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించేటట్లు చేసి తద్వారా సికిల్ సెల్ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. జాతీయ సికిల్ సెల్ రక్తహీనత అవగాహన కార్యక్రమం రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన శిక్షకులు డాక్టర్. గణేష్ డాక్టర్. శ్రవణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పుష్కలమైన నీటిని తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన పోషకాహారాన్ని తీసుకోవాలని, రక్త వృద్ధి కొరకు పోలిక్ యాసిడ్ సప్లమెంటరీ టాబ్లెట్లను వాడాలని , దానితోపాటు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన రోగి తగినంత నిద్రపోవాలని , క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం





చేయాలని వివరించారు. దానితోపాటు సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పొగ త్రాగకూడదు అని ,వైద్యుని సలహాలు మేరకే మందులు వాడలని, తీవ్రమైన వేడి చలిమి ప్రాంతాలకు పోకూడదని తెలిపారు, నిపుణులైన డాక్టర్లచే క్రమమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చని శిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ వి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ జయశంకర్ భూపాలపల్లి జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్. పవన్ కుమార్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. సురేందర్ జిల్లా సికిల్ సేల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్ డెమో సంపత్ అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు డీడియం ప్రవీణ్ నిఖిల్ డీఈవో కిరణ్ ములుగు జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు మొదలగువారు పాల్గొన్నారు.

# నాగుల జ్యోతిని సన్మానించిన గ్రామస్తులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 20,( సాక్ష్యం న్యూస్ )

సామాజిక కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత నాగుల జ్యోతిని రైల్వే స్టేషన్ పద్మ గూడెం గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలికలపై అత్యాచారాలు లాంటి ప్రధాన సమస్యలపై మణుగూరు సమీప గ్రామాలలో తన వంతు కర్తవ్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జ్యోతిబా పూలే జయంతి వేడుకల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో



హైదరాబాదులో సామాజిక సేవలో రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకున్న ఆమెను ఘనంగా సన్మానించారు. సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్రను పోషించి, బాలల హక్కుల పై అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలతో పొందటంతో పాటు తమ గ్రామ మహిళగా రాష్ట్ర ప్రభుత్వ అవార్డును కూడా పొందటం పలువురి ప్రశంసలు అందుకోవటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పద్దం సుశీల, నరసమ్మ, స్వరూప, సున్నం భద్రమ్మ తాటి వాణి ,లిల్లీ పుష్ప, అనూష తదితరులు, పాల్గొన్నారు.

# ఉత్తమ పోలీస్‌గా ఎస్ఐ తాజుద్దీన్

## ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ చేతుల మీదుగా రివార్డ్ అందజేత

ములుగు ప్రతినిధి మార్చి 20 సాక్ష్యం న్యూస్

ఉత్తమ పోలీస్ గా ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ ఎంపిక కావడం జరిగింది. గురువారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ చేతుల మీదుగా ఎస్ఐ తాజుద్దీన్ కి నగదు రివార్డ్ ను ఏఎస్పీ శివం ఉపాధ్యాయ చేతుల మీదగా అందించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ నెర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులు. జరిగిన నేరాలను చౌకచక్యంగా పరిష్కరించిన పోలీసులను గుర్తించి నగదు బహుమతి రివార్డులు అందజేయడం జరుగుతుంది. ఏటూరు



నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు గంజాయి లాంటి మత్తు పదార్థాలు తరలించే వ్యక్తులను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం కేసుల విచారణ విభాగంలో ఉత్తమ సేవలు అందించడం జరుగుతుందని ద్వారా ఉత్తమ పోలీసు గా అధికారులను గుర్తించి ఎంపిక చేసి ఉత్తమ పోలీస్ అధికారిగా రివార్డు అందించడం జరుగుతుందినీ ఎస్ఐ సేవలను గుర్తించి ఉత్తమ అధికారిగా ఎంపికవడంపై ఎస్సై తాజుద్దీన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు సత్వర న్యాయం జరిగేందుకు తన వంతు కృషి చేస్తానని. తెలిపారు విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రివార్డు అందుకున్న ఎస్ఐకి .సీఐ అనువుల శ్రీనివాస్. పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మహమ్మారిని అరికట్టడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం పోలీసులు చర్యలు చేపడుతూనే ఉన్నామన్నారు. అయినప్పటికీ కొందరు యువత విద్యార్థులు వీటికి అలవాటు పడి వారి జీవితాలను చీకటిమయం చేసుకుంటున్నారని. అయితే ఆ క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితిపై మార్పు తీసుకురావాలని పోలీస్ శాఖ భావిస్తుందన్నారు. మత్తు పదార్థాల బారిన పడితే వాటి వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించడం కల్పించడం జరుగుతుందన్నారు. తనకు ఉన్నతాధికారులు రివార్డు అందజేయడంతో తన బాధ్యత మరింత పెరిగిందని. నేర నియంత్రణ లో మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో నేరాలను చౌకచక్యంగా పరిష్కర%శీ% చేయడం జరుగుతుంది అన్నారు.

# కార్మిక, ఉద్యోగులకు ఊరటం ఇవ్వని బడ్జెట్

## బడ్జెట్ లో సవరణలు చేసి కార్మికుల వేతనాల పెంపు కోసం ఆలోచించాలి
## కనీస వేతనం 26,000 గా నిర్ణయించాలి
## కార్మికులకు వేతనాలు పెంచుకుంటే చలో హైదరాబాద్
## సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు

నారాయణఖేడ్ మార్చ్ 20(సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ పరిధిలోని సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం నారాయణఖేడ్ సిఐటియు ఆఫీసులో జరిగింది ఈ సందర్భంగా జి సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన 3,04965 కోట్ల బడ్జెట్లో కార్మిక వర్గానికి ఉపయోగపడే విధంగా లేదని అన్నారు.
ఉద్యోగ నియామకాలకు, ఉద్యోగ కల్పనకు ఎటువంటి విధానాన్ని చేపట్టబోతున్నమో ఎక్కడ చెప్పలేదన్నారు. లక్షల సంఖ్యలో ఉన్న ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం మాటనే లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు చెల్లించవలసిన డిఏ బకాయిల గురించి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు ఎదురుచూస్తున్న 2 వ పిఆర్సి గురించి మాట్లాడలేదన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ పరిధిలో వచ్చే లక్షలాదిమంది కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు కనీస వేతనాలు జీవోలు సవరించి వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని అడుగుతున్న ఈ బడ్జెట్లో కార్మిక వర్గం గురించి మాట్లాడకపోవడం విడ్డూరమన్నారు, స్కీం వర్కర్లుకు వేతనాలు పెంచుతామన్న హామీ గురించి మాటే లేదన్నారు.
అంగన్వాడి, ఆశ, మున్సిపల్, వివోఏ ,గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజనం, ఇతర అనేక రంగాల కార్మికుల వేతనాల పెంపు కోసం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ఈ బడ్జెట్ కార్మిక వర్గాన్ని నిరుత్సహావం పరిచిందని అన్నారు. బడ్జెట్లో కార్మిక వర్గం కోసం ఆలోచించాలని లేకుంటే కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కష్టపడి పనిచేస్తున్న కార్మికుల కోసం వేతనాలు పెంచాలని వాటిక బడ్జెట్లో నిధులు కార్మికులు రాష్ట్ర రంగాల కార్మికుల వేతనాల పెంపు కోసం కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ నాయకులు



కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా బడ్జెట్లో సవరణ చేసి ఆలోచించాలని లేనిచో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు ఈ సతీష్ ఎల్లయ్య శివరాజ్ నర్సింలు బాలప్ప రాములు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాలలకు సమాన వాటా కల్పించాలి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 20,( సాక్ష్యం న్యూస్)
ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలను పూర్తిగా అణిచివేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో కాంగ్రెస్కు బుద్ధి చెబుతాంఅని, తప్పులు తడకగా ఉన్న షమీం అత్తర్ కమిషనర్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేసి దళితులను విభజించి రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలను రాజ్యాంగ విరుద్ధంగా మాలలకు దక్కకుండా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాలలు సరైన సమయంలో





సరైన బుద్ధి చెప్తారని మాల మహానాడు మణుగూరు మండల అధ్యక్షులు వేల్పుల నరేష్ అన్నారు గురువారం మణుగూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా మాలమహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటిన ఉమ్మడి రాష్ట్రంలోని 2011 జనాభా లెక్కలు తీసుకోవడంతో మాలలకు అన్యాయం జరిగిందని 2007లో ఉషా మేర కమీషనర్ ఇచ్చిన రిపోర్టులో తెలంగాణ ప్రాంతంలో మాల కంటే మాదిగల అభివృద్ధి చెందారని చెప్పిందని, ఈ పదేళ్ల కాలంలో మాదిగలు తెలంగాణలో మరింత అభివృద్ధి చెందారని గణాకారాలు తెలియజేస్తుంటే మాలలను అభివృద్ధి చెందిన గ్రూపుల్లో చేర్చి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు .కానీ ఇప్పటికైనా ప్రభుత్వం 18 పర్సెంట్ రిజర్వేషన్ ఎస్సీలకు పెంచి 100 కోట్లతో ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాలలకు సరైన న్యాయం చేసేవరకు మాలలు ఉద్యమాలు చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు ప్రధాన కార్యదర్శి బురుగుల సతీష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ వేరుపల సురేష్ ,దాసరి వెంకట్ ఉపాధ్యక్షులు ,బూరుగుల సంజీవరావు ముల్క నరేష్ ,సహాయ కార్యదర్శి వేమూరి రవి, పప్పుల ప్రసాద్ ,చలికాని రామకృష్ణ ,గ్రామ అధ్యక్షులు దాసరి సంపతు ,కట్ట నరసింహారావు, జగ్గన్న ,కర్ణ రాములు ,బూరుగుల ఉప్పలయ్య, తదితరులు ,పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీలో పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 20 ,(సాక్ష్యం న్యూస్)
ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం



వెంకటేశ్వర్లు అన్నారు .గురువారం ప్రజా భవన్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.11,38,000 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మీ కుటుంబంలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేపించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని ,ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళ మండల అధ్యక్షులు సౌజన్య , మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల నాయకుల హర్షం

### మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ఫ్లెక్సీలకు పాలాభిషేకం

కోదాడ మార్చి 20 (సాక్ష్యం)
కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం గుడిబండ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాలాభిషేకం చేశారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, తూమాటి నాగిరెడ్డి, శివరామకృష్ణ, పూర్ణ, రాజారావు, గ్రామ శాఖ అధ్యక్షుడురఫీ, కుక్కడపు నాగరాజు, సైదులు, శేషు, నవరత్నారెడ్డి, నర్సింహారెడ్డి, వెంకటయ్య, శరభయ్య బండి కోటయ్య పాల్గొన్నారు.



## సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఘనంగా జటోత్ ఠాణు నాయక్ 75 వ వర్ధంతి

### జనగామ జిల్లాకు ఠాణు నాయక్ పేరు పెట్టాలి
### చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి.. వర్ధంతిని ప్రభుత్వంలిఅధికారికంగా నిర్వహించాలి
### సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
సేవాలాల్ సేన జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రోజున తొలి తరం విప్లవకారుడు ఠాణు నాయక్ చిత్రపటానికి సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ మహేందర్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యారాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దరవత్ రమేష్ నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు.
అనంతరం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జనగాం తాలూకా ప్రజల వీరోచిత పోరాటానికి ఆద్యం పోసిన తొలి తరం విప్లవకారుడు ఠాణు నాయక్ అని కొనియాడారు. . ఆనాటి లంబాడీల భూ విముక్తి పోరాటమే తదనంతరం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంగా మలచబడ్డది. స్థానిక దేశ్ ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి నిజాం రాజు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ సంస్థానంలో నేటి తెలంగాణ ఒక భాగం జనగామ తాలూకాలోని దేశ్ ముఖ్ లు పాండేలు పెత్తందారులు నిజాం కు కప్పం కడుతూ అధికారం చలాయించుకుంటూ ఆనాడు వారు ఆడింది ఆట పాడింది పాట ఆగడాలకు అకృత్యాలకు అంతులెదన్నారు. మహిళలపై అత్యాచార చిత్రహింసలు పెట్టడం నిత్య అరాచకాలు సాగుతుండేవి పాలకుర్తి చుట్టుపక్క తండాల్లో లంబాడా గిరిజన సాగు చేస్తున్న భూములు తమవే అని గిరిజన రైతులపై దౌర్జన్యం చేస్తూ భూములను ఇవ్వాలని చిత్రహింసలు పెడుతున్న సందర్భంలో జాటోత్ హాము నాయక్ కుమారులైన జాటోత్ ఠాణు నాయక్



ఆధ్వర్యంలో అరాచకాన్ని అంతమందించాలని గిరిజనలంతా కలిసి తిరుగుబాటు చేశారన్నారు. రెచ్చిపోయిన దొరలు ఎలాగైనా టాను నాయక్ కుటుంబాన్ని మట్టు పెట్టడం కోసం కిరాయి గుండాలు నిజాం పోలీసులు వెంటబెట్టుకొని తండాలమీద పడి ఠాణు నాయక్ అన్నదమ్ములను ఐదుగురిని ఒకే చోట పట్టుకుని వారి చితిని వారితోనే పేర్పించి నిప్పు అంటించుకునే విధంగా కిరాతంగా సజీవ దానం చేసిన దుస్థితి నిజాం నిరంకుశ పాలను వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాన్ని అణిచివేయాలని దొరలను కాపాడే ప్రయత్నంలో ఎలాగైనా ఠాను నాయక్ చంపాలని అతని గుండాలను సైన్యాన్ని వెంటపెట్టుకొని తీవ్రంగా గాలిస్తున్న సమయంలో నీలి బండతండాను చుట్టుముట్టి టాను నాయక్ ను పట్టుకుని ముంద్రాయి గ్రామంలో బంధించి 1950 మార్చి 20న కాల్పుల్లో వీరమరణం పొందారు పోరాట యోధుడ చరిత్ర సేవనీటి తరానికి స్ఫూర్తి ఇంతటి మహనీయుని చరిత్రను గత ప్రభుత్వము విస్మరించడం అలాగే ఈ ప్రభుత్వం కూడా విస్మరించడం చాలా బాధాకరం తెలంగాణ సాయుధ పోరాటంలో అసలు బాసిన అమరులలో దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ జాటోత్ టాను నాయక్ కూడా ఉద్యమ నాయకుడు ఇలాంటివారిని చరిత్ర పాఠ్యాంశాలు చేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ బానోత్ ప్రశాంత్, నర్మేట మండల ఉపాధ్యక్షులు బానోత్ సుమన్, రఘునాథ్ పల్లి మండల ఉప అధ్యక్షులు మూడ నవీన్, మండల కార్యదర్శి భూక్య చంద్రశేఖర్, మూడ మల్లేష్, జిల్లా నాయకులు బానోతు రామన్న, భూక్య రాజు నాయక్, తేజావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
కోహెడ మండలంలోని శనిగరం జెడ్పి ఉ








న్నత పాఠశాలలో నూతనంగా ఏర్పా టు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 6 నెలల క్రితం ఈ స్కూల్ కి వచ్చినప్పుడు టిఎస్ ఐజి డైరెక్టర్ తో మాట్లాడి సేల్స్ ఫోర్సెస్ సంస్థ మరియు నిర్మాన్ ఎన్జిఓ సంస్థ సహకారంతో 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పా టు చేయడం జరిగిందని అన్నారు. మీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ క్యాంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అధికంగా లబ్ది పొందేలా బోధన జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు మీకు వచ్చిన ఈ సదవకాషాన్ని సద్వినియోగం చేసుకోవాలని,మీకు ఉన్న ఇబ్బందులను పక్కన పెట్టి పెద్ద పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని,అర్థం కానపుడు ఖచ్చితంగా టీచర్స్ కు ప్రశ్నలు వేసి తెలుసుకోవాలన్నారు. పరీక్షలలో మార్కులు ముఖ్యం కాదు సబ్జెక్ట్ ను సంపూర్ణంగ అర్థం చేసుకోని నాలాడ్జ్ పెంచుకోవాలన్నారు. మేమంతా కష్టపడడంతోనే ఉన్నత స్థానానికి వచ్చామని,10 వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ఈ పరీక్షలలో అంద రు పాసై 10 జీపి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి,హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి,కోహెడ తహసీల్దార్ సురేఖ,ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ పద్మయ్య, పాఠశాల హెచ్ఎం సరళ,తెలంగాణా సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్,నిర్మాన్, సేల్స్ ఫోర్సెస్ ఆర్గనైజేషన్స్ ప్రతిని ధులు కిరణ్మై,మాధురి,పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ ది బెస్ట్..

### ఆత్మవిశ్వాసంతో పరీక్ష వ్రాయండి
### మీరు చదువుకున్న పాఠశాల కు, సిద్దిపేట జిల్లా కు మంచి పేరు తేవాలి
### ఉపాధ్యాయుల కృషి ని,మీ అమ్మ నాన్న ల ఆశయాలు నెరవేర్చండి
### పది ఫలితాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టాలి
### 10వ తరగతి విద్యార్థిని,విద్యా ర్థులకు శుభాశీస్సులు
### మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
నేటి నుండి ప్రారంభం అయ్యే పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థి ని,విద్యార్థులకు మాజీ మంత్రి ఎమ్మె ల్యే,హరీష్ రావు శుభాశీస్సులు తెలి పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా. సిద్దిపేట నియోజకవర్గం లో ప్రభుత్వ



పాఠశాల లల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించా మని,ఇందుకు విద్యా శాఖ యంత్రాం గం తో కలసి సమీక్ష నిర్వహించి,అన్ని వసతులు కలిపించామని చెప్పారు మీరు కూడా కష్ట పడి చదివారు. మీ కష్టం వృధా కాదు... మీ భవిష్యత్తు పునాది పదవ తరగతే అని... ఇష్టపడి... ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి... ఉత్తమ ఫలితాలు సాధించి సిద్దిపేట నియోజకవర్గం 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. మీ అమ్మ నాన్నల ఆశయాలను నెరవేరుస్తారని ఆశిస్తు న్నాను. మీరు విజేతలుగా నిలవాలని ఆశీర్వాధిస్తూ నేను ఉత్తరాలు పంపించాను,టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చాను,వాటికి మీ నుంచి,మీ తల్లిదం డ్రుల నుంచి విశేషమైన స్పందన రావడం నాకు ఆనందాన్ని కలిగిం చింది. అదేవిదంగా మీకు ప్రతి రోజు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేపించాను,డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపించాను,మీరు మంచి ఉత్తీర్ణత సాధించేల ఎప్పటికప్పుడు విద్యా అధికారులతో మాట్లాడాను..మంచి మార్కులు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొంది ఉన్నత విద్య చదువుతున్నారు. గత రెండేళ్లలో ఉత్తీర్ణత లోనూ,ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలో మన జిల్లా అగ్రస్థానం లో నిలిచింది. ఈ స్థానాన్ని నిలబెట్టు కొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టైలరింగ్ కోర్స్ ప్రారంభం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 సాక్ష్యం న్యూస్
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,మరిపెడ మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో 30 రోజుల



టైలరింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ టి. జీవన్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మరిపెడ స్థానిక మహిళలు కూడా రిజిస్ట్రేషన్ చేసుకుని టైలరింగ్ నేర్చుకోవచ్చని అన్నారు. మహిళా సాధికారత విభాగాధిపతి శ్రీమతి ఇందిరా కోర్స్ వివరాలను తెలియజేశారు ఈ కోర్సు కళాశాల విద్యార్థులకు ఉచితమని స్థానిక మహిళల కు ప్రవేశ రుసుము 1000 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, రిజిస్ట్రేషన్ ఈనెల 20 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈనెల 25 నుండి ఏప్రిల్ 25 వరకు కోర్సు నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికరత విభాగం సభ్యులు శ్రీమతి మేఘమాల , డాక్టర్ జి వరలక్ష్మి పాల్గొన్నారు

# అంకెల గారడీ బడ్జెట్

- వ్యవసాయ, సంక్షేమ రంగాలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- డోర్నకల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్
- బీజేపీ మరిపెడ మండల మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 20 సాక్ష్యం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ డోర్నకల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్, బీజేపి మరిపెడ మండల మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మహిళలు, నిరుద్యోగ యువత కోసం



తగిన విధంగా నిధులు కేటాయించలేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ, సంక్షేమ రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. గత బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండానే, కొత్త బడ్జెట్లో ఆశాజనకమైన కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్, వృత్తి నైపుణ్య అభివృద్ధి కోసం సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు. కుల వృత్తులపై ఆధారపడిన దళితులు, గొల్ల కురుమలు, ముదిరాజులు, గంగపుత్రులు, గౌడ కార్మికులు, చేనేత వృత్తిదారులు, బీడీ కార్మికులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చిన్న, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం తగిన నిధులు కేటాయించలేదని బింగి రమేష్ యాదవ్ అన్నారు. పేదల కోసం కేవలం పత్రాలపై మాత్రమే ప్రణాళికలు కనిపిస్తున్నాయని, అమలు విషయంలో స్పష్టత లేదని తెలిపారు. బిజేపీ పార్టీ ఈ బడ్జెట్ను పూర్తిగా పేదలను విస్మరించినదిగా చూస్తోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డోర్నకల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్, బింగి రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

## పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

**ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు తగిన ఏర్పాట్లను చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సూర్యాపేట రోడ్డులో గల కేజీవిబీ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు





హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో పాఠశాలలలో తగిన సౌకర్యాలు కల్పిస్తూ రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, డైట్ మెనూ పక్కాగా పాటించాలని, సూచించారు,రాష్ట్రస్థాయిలో జిల్లాను అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు గత కొన్ని రోజుల నుండి ప్రణాళికా ప్రకారం విద్యాశాఖ ముందుకు వెళ్లిందని అందుకు అనుకూలంగా చర్యలు తీసుకొని ప్రతీ సబ్జెక్టు వారీగా విద్యాబోధనలు అందించడం జరిగిందని అన్నారు,

రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు, వసతి గృహం లోని కిచెన్ షెడ్డు, తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు, భోజనం సిద్ధం చేసే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం వడ్డించాలని సూచించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లవారీగా తగిన మందులు ఓఆర్ఎస్ సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలని, తీవ్రమైన ఎండల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రా మ ప ం చా య తీ లు మున్సిపల్ వారిగా విస్తృత ప్రచారం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు, మందుల స్టాక్ రిజిస్టర్, హాజరు వివరాలను, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను తనిఖీ చేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,



# బడ్జెట్ లో సిద్దిపేట కు తీవ్ర అన్యాయం

- సిద్దిపేట ఆగిపోయిన అభివృద్ధి పై కాంగ్రెస్ నాయకుల వైఖరి ఏంటి
- రాజకీయ పబ్బం కోసనె కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రయోజనాలు పట్టవా
- 15 నెలల్లో సిద్దిపేట అభివృద్ధి ని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు
- రేవంత్ రెడ్డి దమ్ముంటే ఆపిన పనులు వేంటనే ప్రారంభించాలి
- సిద్దిపేట కు కాంగ్రెస్ నాయకులు నిధులు తెస్తే రాజకీయాలను వదులు కోడానికి సిద్ధం
- కాంగ్రెస్ ప్రభుత్వం మండిపడ్డ పట్ట ణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి,బిఆర్ఎస్ నేతలు

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు సిద్దిపే టకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తే తాము రాజకీయాలు వదలుకో వడానికి సిద్ధంగా డారు.గత ప్రభుత్వంలో ఏ నియోజ కవర్గం పై కూడా కక్ష సాధింపుగా నిధు లు నిలిపివేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ నా నాయకులు చేతకాని వారిలా చూస్తు న్నారు తప్ప సిద్దిపేటకు నిధులు తీసు కొచ్చే ప్రయత్నం చేయడం లేదని ఆరో పించారు.తమకు రాజకీయాలు ము ఖ్యం



ఉన్నామని బిఆర్ ఎస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి,నాయకులు మచ్చ వేణు గోపాల్ రెడ్డి అన్నారు.ఉమ్మడి రాష్ట్రం లో సైతం సిద్దిపేట నియోజకవర్గానికి అనేక నిధులు తీసుకువచ్చి ఎమ్మెల్యే హరీష్ రావు అభివృద్ధి చేస్తే కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సిద్దిపే టకు బడ్జెట్లో మొండి చేయి చూపడం బాధాకరమన్నారు.సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లా యకులపై ఏదైనా కక్ష తీర్చుకోవాలని ఉ ంటే తమపై తీర్చుకోవాలి కానీ ని యోజకవర్గ ప్రజలపై కాదన్నారు.90 శాతం పని పూర్తి చేసుకున్న మెడికల్ కాలేజీకి మిగిలిన 10 శాతం నిధులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిం చకపోతే సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో సిద్దిపేటకు మం జూరు అయిన వెటర్నరీ కాలేజీని తర లించకపోవడంతో పాటు నర్సింగ్ కాలే జ్ కు,శిల్పారామ నిర్మాణానికి నిధులు కేటాయించకపోతే సిద్దిపేట కాంగ్రెస్ కాదని సిద్దిపేట అభివృద్ధి తమ లక్ష్యమని సిద్దిపేట అభివృద్ధికి నిధులు తీసుకువస్తే రాజకీయాలనుండి తప్పు కుంటామని సవాల్ విసిరారు.ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట నియోజకవర్గం పై కక్ష సాధింపు చర్య లు మానుకొని అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్%వ% చేశారు. ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు అత్తర్ పటేల్,మొహి జ్, ఇర్షాద్ హుస్సేన్,సయ్యద్,అతిక్ అహ్మద్,శ్రీనివాస్ రెడ్డి,చాంద్ పాషా,ర మేష్ పలువురు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక హరీష్ రావు ను అణిచివేయలని చూసిన సీఎం రేవంత్ రెడ్డి కి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది !

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలో జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక హరీష్ రావు ను అణిచివేయాలని చూసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిది అని అన్నారు.ప్రజల కొరకు నిరంతరం పోరాడే నాయకుడిని అణిచివేయలనే కపట బుద్ధి ఇక కట్టి పెట్టు హరీష్ రావుది చిట్టచివరి బొటన వేలు వెంట్రుక కూడా పీకాలేరు అని ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటది అని రేవంత్ రెడ్డి కి కంటిలో నులుసు లా మారి ప్రతిరోజూ ప్రభుత్వాన్ని అడిగి కడుగుతున్న హరీష్ రావు పై ఈ ప్రభుత్వం సీఎం అక్రమంగా పెట్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది అని అన్నారు.ఉద్యమకారుడు



ప్రజా నాయకుడు హరీష్ రావు ను ఎంత అణిచివేయాలని చూస్తే, ఆయన అంత ఎత్తుకు ఎదుగుతారు తప్పు, ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరు. మీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసుకు అస్సలు భయపడరు హరీష్ రావు మీకు ప్రజాక్షేత్రంలో గోరి కట్టుడు ఖాయం అని జిల్లా మాజీ జడ్పి కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ అన్నారు.

# రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూత

**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ అధిక నిధులు కేటాయిస్తుంది**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు**

**ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల ద్వారా వారి దామాషా ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, అనసూయ**

మహబూబాబాద్ జిల్లా
ప్రతినిధి మార్చి 20 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం పరిధిలో లక్ష్మీనరసింహపురం, కోడిపుంజుల తండా, మొట్ల తిమ్మాపురం, కోటగడ్డ, కొత్తగూడెం మండలం గాంధీ నగర్ గ్రామాలలో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,లతో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీనరసింహాపురంలో మూడు కోట్లతో నిర్మాణం, కోడిపుంజుల తండా లో కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణం, మొట్ల తిమ్మాపురం లో రెండు కోట్ల తో వంతెన నిర్మాణం, కోట గడ్డ లో 4.72 లక్షలతో రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు పట్టణాలు అనే తేడాలు లేకుండా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని అందులో గిరిజన గ్రామాల ప్రజలు సౌకర్యార్థం అంతర్గత రోడ్ల నిర్మాణం విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు, ఇండ్లు లేని నిరుపేదలకు చేయూతను అందించడానికి ప్రతి నియోజకవర్గానికి 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల యువతకు నాలుగు లక్షల ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని, మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను కల్పిస్తూ, అండగా ఉ ంటున్నామని, ఐ టి డి ఎ పరిధిలోని గిరిజన గ్రామాలలో సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు వివిధ సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు,రైతు భరోసా, రైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు, కొత్తగూడెం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో గిరిజన ఆశ్రమ సంక్షేమ ఉన్నత పాఠశాల కాలేజ్లలో జగతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు, ఆసక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు, రైతు వేదికలో ఆడపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉ న్నాయని వాటి ద్వారా ఆడపడుచులు గౌరవప్రదంగా ఉందన్నారు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి, ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, జిల్లాలోనీ తన నియోజకవర్గం లో అంతర్గత రోడ్ల, నిర్మాణం ,వంతెనల నిర్మాణం వివిధ అభివృద్ధి పనులకు సుమారు 10 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం సంతోషకరంగా ఉందని, బయ్యారం పెద్ద చెరువును ఆధునికరించాలని, నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, సంబంధిత ఉన్నత అధికారులు, మూల మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో
(సాక్ష్యం న్యూస్ ) :

వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రి సురేఖకి వివరించారు. ప్రతిరోజు చెరువు



పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రికి వివరించారు. అదే విధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ పర్యటనలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పండ్ల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతా

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖమంత్రి కొండ సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో
(సాక్ష్యం న్యూస్ ) :

పండ్ల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు



కొండ సురేఖ అన్నారు.గురువారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ పరిధిలో గల ముసలమ్మ కుంటలో పది ఎకరాల విశాలమైన విస్తీర్ణ స్థలంలో ఏర్పాటుచేసిన పండ్ల మార్కెట్ను వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి మంత్రి ప్రారంభించారు. మార్కెట్లో మామిడికాయల వేలం వేసి మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్లు వేలం ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతి పెద్దది ఏనుమాముల మార్కెట్ అని, ఈ మార్కెట్ కు ఆనుకొని ప్రత్యేకంగా పండ్ల క్రయవిక్రయాల కొరకు ప్రభుత్వం కేటాయించిన పది ఎకరాల స్థలంలో ప్రారంభించుకోవడం జరిగిందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సహకారంతో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండే విధంగా మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. తద్వారా



ప్రభుత్వం నుండి నిధులుగా మంజూరుకి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.మార్కెట్కు వచ్చే రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించుటకు తన నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్కు చేరుకోవడానికి జి డబ్ల్యూ ఎం సి ద్వారా రోడ్డు వేయిస్తామన్నారు. ఈ మార్కెట్ ఏర్పాటు వల్ల ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేయడం వల్ల రైతులు పండించిన మామిడి పంటకు మంచి ధర పొందే అవకాశం ఉ ందన్నారు.మామిడికాయ వ్యాపార లావాదేవీలకు స్థలం లేకపోవడం వల్ల గత నాలుగు సంవత్సరాలుగా ప్రైవేట్ స్థలంలో నిర్వహిస్తున్నారని, వరంగల్ జిల్లా నుండే కాకుండా పరిసర జిల్లాలైన ఖమ్మం సత్తుపల్లి కరీంనగర్ చిత్తూర్ జగిత్యాల సూర్యాపేట జిల్లాల నుండి మామిడి పండ్లు విక్రయించుటకు వచ్చే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉ ండడంతోపాటు ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. కార్మికుల అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారికి మార్కెట్లో కనీస సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వాట్సాప్ గ్రూప్ గ్రూప్ ద్వారా వ్యవసాయనాలు లేకుండా పండ్లను పండించడంపై సూచనలు చేస్తున్న పట్ల కలెక్టర్ ను అభినందించారు. లాభాలకు బదులుగా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్గానిక్ పండ్లను పండించాలని మంత్రి కోరారు. ప్రణాళికబద్ధంగా మార్కెట్ ను అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి నిధులు మంజూరు చేయిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రత్యేకంగా పండ్ల కొరకు ఏర్పాటు చేసిన హెూల్సేల్ మార్కెట్లో ప్రణాళిక బద్ధంగా పోలీస్ స్టోరేజ్ మంచినీటి సౌకర్యం గోడౌన్ క్యాంటీన్ విద్యుద్దీకరణ ఏర్పాటు చేయుటకు గాను మార్కెటింగ్ ఉద్యానవ వనాల శాఖల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కె నాగరాజు మాట్లాడుతూ పది ఎకరాల విస్తీర్ణస్థలంలో రైతుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పండ్ల మార్కెట్ మార్కెట్లో ఏ విత్తనాలు జరిపి ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలన్నారు. వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మార్కెట్లో అన్ని వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్లో వెంటనే కనీస సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ఫండ్స్ నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.ఈ సందర్భంగా అధిక మామిడి పంట పండించిన రైతులకు మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్లు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వ్యవసాయ శాఖ శ్రీనివాస్ , డిప్యూటీ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్రావు, ఫ్రూట్ మర్చంట్ ప్రెసిడెంట్ వెల్ది సాంబయ్య, ట్రేడర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి

### పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ
### సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం
### సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి

అమరావతి,మార్చి 20(ప్రజాజ్యోతి): విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ తీసుకురాబోతున్నట్టు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. విశాఖపట్నంలో సినీపరిశ్రమ అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలన చిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి... కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు- తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ద్వారా లేక పీపీపీ మోడ్‌లో స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా.. గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు- వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## రుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

### ఏపి సద్దాంగా ఊహించుకున్న జగన్
### అందుకే 700 కోట్లతో భవనాల నిర్మాణం
### జగన్‌పై మంత్రి లోకేశ్ విమర్శలు

విజయవాడ,మార్చి20(ప్రజాజ్యోతి): వైసీసీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.. 30 ఏళ్ల పాటు- పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శిశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శిశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

## తిరుమల క్యూలైన్ వద్ద ఘర్షణ

### పరస్పరం వాగ్వాదంలో ఒకరికి గాయాలు

తిరుమల,మార్చి 20(ప్రజాజ్యోతి): తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అది కాస్తా ఘర్షణగా మారింది. చివరకు ఓ భక్తుడు ఆసుపత్రి పాలయ్యాడు. గురువారం తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద భక్తులు క్యూ లైన్‌లో నిల్చున్నారు. ఆ క్రమంలో తన కుమారుడిని తోసిన వ్యక్తిపై అతడి తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు.

ఆ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. దీంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అదే సమయంలో క్యూ లైన్‌లోని వ్యక్తులంతా కలిసి... యువకుడి తండ్రిని కొట్టారు. దీంతో ఆగ్రహించిన ఆ తండ్రి.. తన చేతిలోని గాజు బాటిల్‌తో ఎదుటి వ్యక్తిపై దాడి చేశాడు. తలకు తీవ్ర గాయం కావడంతో.. తోటి భక్తుడు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న టీటీడీ విజిలెన్స్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో జరిగిన ఘటనపై ఆరా తీశారు. అనంతరం గాజు సీసాతో దాడి చేసిన వ్యక్తిని వారు అదుపులోకి తీసుకున్నారు. అయితే దాడి కారణంగా ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి ప్రాణాపాయం లేదని.. అయితే బలమైన గాయం అయితే అతడికి తగిలిందని వైద్యులు వెల్లడించారు.

## ఎస్సీవర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

### వారిద్దరి వల్లనే వర్గీకరణకు న్యాయం దక్కింది
### మందకృష్ణ గుండె ధర్యంతో మాదిగలకు బలం
### ఎస్సీవర్గీకరణ చర్చలో పవన్ కళ్యాణ్

అమరావతి,మార్చి 20(ప్రజాజ్యోతి):
ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు- ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు.

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు.

టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టు-బడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గికరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు- డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

# దొంగల్లాగా రావాల్సిన అవసరమేముంది

### దొంగతనంగా సంతకాలు చేసి వెళితే ఎలా?
### సభకు రాకుండా..సంతకాలు చేయడం సబబేనా
### ప్రజలు ఎన్నుకుంది ఇందుకేనా?
### అసెంబ్లీలో వైకాపా సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం

అమరావతి,మార్చి20(ప్రజాజ్యోతి): వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనా చూశారా? అంటూ సభ్యులను స్పీకర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు. వైకాపా సభ్యులు ఎవరికీ కనపడకుండా దొంగచాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహనం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. ఎన్నికైన వారు సభకు రావాలి. ప్రజల సమస్యలపై చర్చించాలి. ప్రజలు ఎన్నుకుందే అందుకు అని గుర్తించాలని స్పీకర్ అన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిష్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు



రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాథ రెడ్డి, విశ్వేశరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్టు- తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ప్రశ్నలు అడిగి కొంతమంది సభ్యులు సభలో లేకుండా వెళ్లిపోతున్నారని, దీని వలన అసలు ప్రశ్నలు అడగాల్సిన సభ్యులు అవకాశం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన 7 గురి ఎమ్మెల్యేల పేర్లను సభాపతి అయ్యన్న పాత్రుడు సభలో చదివి వినిపించారు. వైకాపా సభ్యులు బాలనాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యలింగం, విరూపాక్ష, విశ్వేశ్వరరాజు, ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, దాసరి సుధ తదితరులు సంతకాలు చేసినట్లు తేలిందని స్పీకర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం తర్వాత వీరెవరూ సభకు హాజరు కాలేదన్నారు. వేర్వేరు తేదీల్లో వీరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్టు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. హాజరుపట్టిలో వారి సంతకాలు ఉన్నా వాళ్లు సభకు వచ్చినట్టు స్పీకర్‌గా తాను గుర్తించలేదన్నారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు తలవంపులు తేవొద్దంటూ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

# వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడంలో భాగస్వాములు కండి..

### గుక్కెడు చల్లటి నీరు అందించి దాహార్తిని తీర్చండి..
### శిరీష్మ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం..
### దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు
### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.


విజయవాడ,మార్చి20(ప్రజాజ్యోతి): వేసవిలో గుక్కెడు చల్లటి త్రాగు నీరుని అందించే పుణ్య కార్యక్రమం ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని చలసాని శిరీష్మ కుటుంభ్యుల సేవలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు చల్లటి నీరు, మజ్జిగ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. చలసాని శిరీష్మ జ్ఞాపకార్థం కుటుంభ్యుల ఆధ్వర్యంలో స్థానిక రాఘవయ్య పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీరు ఆర్వో ప్లాంట్ మరియు వైద్య శిబిరాలను గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్య అవకాశం ఉన్నయాని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు దాహార్తిని తీర్చడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు.

రాజధానికి కేంద్ర బిందువైన విజయవాడ నగరానికి నిత్యం అనేక ప్రాంతాల నుండి వేలాదిమంది ప్రజలు విచ్చేస్తారన్నారు. వేసవి ప్రజలకు గుక్కెడు చల్లటి త్రాగునీరు అందించడం మంచి పుణ్య కార్యక్రమం అవుతుందన్నారు. త్రాగునీరు అందించేందుకు పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరూ వారి ఇల్లు లేదా వ్యాపార సంస్థ వద్ద మట్టి కుండలను, కూలింగ్ టిన్నులను ఏర్పాటు చేసుకుని దాహంతో ఉన్న వారికి చల్లటి నీరు మజ్జిగలను పంపిణీ చేయాలని ఇది ఎంతో పుణ్య కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. వేసవి వేడిని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, ఆవాసా గ్రామలలో సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు, రక్షిత నీటి సరఫరా పథకాలు, పంపింగ్ పథకాలు, చేతిపంపులు ఉన్నాయని వీటికి అవసరమైన మరమత్తులు చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఆర్వో ప్లాంట్స్ ద్వారా ప్రజలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రజలకే కాదు పశుపక్ష్యాదులకూ కూడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్లు తదితర ప్రదేశాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని ఇందుకు అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే దాతలకు జిల్లా యంత్రాంగం పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు వడదెబ్బ బాధితులకు తక్షణ చికిత్స అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఏపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అనేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్న జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నగరంలోని రద్దీ ప్రాంతాలలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ పక్ష్యాన చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన వ్యాపార కూడలి ప్రాతంలో రక్షిత మంచి నీటి పథకాన్ని ఏర్పాటు చేసి చల్లటి త్రాగునీటి మజ్జిగను పంపిణీ చేయడం ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. చలసాని శిరీష్మ తండ్రి వాటర్ ప్లాంట్ నిర్వహకులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలనే లక్ష్యంతో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసి 24 గంటలు చల్లటి త్రాగునీటిని అందజేస్తున్నామన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన మందులను సరఫరా చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, కమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనలకు అవసరమైన పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డా. రామ శేషయ్య, సామాజిక విశ్లేషకులు టి. లక్ష్మీనారాయణ, సామంతపూడి చైతన్య, ఎన్.నారాయణ, ఏపిఎన్‌జివో నాయకులు డి.సత్యనారాయణ రెడ్డి, పి. రమేష్, సివిఆర్ ప్రసాద్, నజీర్‌రుదీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల్లో బుడగజంగం కులం చేరిక

### ఏపి అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం...కేంద్రానికి నివేదిక
### దళితులకు పెద్దపీట వేసిన ఘనత టిడిపిదన్న బాబు

అమరావతి,మార్చి 20(ప్రజాజ్యోతి): బుడగజంగం కులాన్ని ఎస్సీలో చేర్చాలంటూ చేసిన తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని గతంలోనే చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు అన్నారు. దళితులకు పెద్దపీట గతంలో వేశామని, ఇప్పుడూ అందుకు కట్టుబడి పనిచేస్తున్నా మని వెల్లడించారు. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగిని, అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతిని చేశామని, ఆ ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను. జిల్లాల వారీగా కేటగిరి విభజన చేయాల్సి ఉంటుంది. జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా కేటగిరిల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఏబీసీడీ కేటగిరి విభజన కోసం 1996లో కమిటీ- వేశాం. ఉమ్మడి ఏపీలో రేషనలైజేషన్, కేటగిరిలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే నని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ- అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ- వేసినప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన. ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితనం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు కీలక పదవులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసిందని



రూపుమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు, మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం.

సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం అని వివరించారు. లోక్‌సభ స్పీకర్‌గా ఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం అంటూ.. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభాభారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదేనన్నారు. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సీఎస్‌గా చేసింది తెదేపానే. నేను యునైటె-డ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. అన్నారు. ఎస్సీ కోసం రూ.8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల, మాదిగ సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టు-బడి ఉన్నా. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నా. రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పీపీపీ విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పీ4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటు నందించాలి. పేదరికంలో ఉన్న 30లక్షల కుటు-ంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు- చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

## వర్షాకాలానికి ముందే కాలువల్లో పూడికతీత

### అధికారులకు మున్సిపల్ శాఖ కార్యదర్శి ఆదేశాలు

అమరావతి,మార్చి 20(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాలతో మున్సిపాలిటీల్లో స్వచ్ఛతపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని డ్రెయిన్లలో సిల్ట్ తొలగించాలి అని సూచించారు. సిల్ట్ తొలగింపుపై ప్రతి వారం నివేదికలు పంపించాలి అని తెలిపారు. చెత్త డంపింగ్ సైట్లలో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి సీసీటీ-వీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి అని పేర్కొన్నారు. ఇక, సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వాడకంపై కఠినంగా వ్యవహరించాలి అని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ-లో ఖచ్చితంగా ఒక మోడల్ స్వర్ణాంధ్ర పార్క్ ఏర్పాటు- చేయాలి అని చెప్పారు. పచ్చదనం, పార్కుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి అని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రా ప్రచారాన్ని నిజమైన ప్రజల కార్యక్రమంగా రూపొందించాలి ఐఏఎస్ అధికారి సురేష్ వెల్లడించారు.

## ప్రజాప్రతినిధుల సాంస్కృతిక ప్రదర్శన

### ఆకట్టుకున్న రఘురామ దుర్యోధన పాత్ర
### బాలచంద్రుడి వేషధారణలో మంత్రి కందుల దుర్గేశ్
### చప్పట్లతో అభినందించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్


విజయవాడ,మార్చి20(ప్రజాజ్యోతి): విజయవాడఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గురువారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలను స్వయంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, తదితరులు హాజరయ్యారు. క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బహుమతులను అందజేసారు. దుర్యోధనుడు వేషధారణలో ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ఆకట్టుకున్నారు. ఏమంటివి ఏమంటివి అంటూ ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామకృష్ణంరాజు ఏకాపాత్రాభినయం చేశారు. రఘురామకృష్ణంరాజు డైలాగ్స్‌కు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సహా సభ్యులంతా చప్పట్లు కొట్టారు. కేరింతలతో ప్రాంగణం మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిలబడి రఘురామను మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అభినందించారు. దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

## త్వరలోనే తెలుగుదేశంలో చేరుతా

### వైకాపా మోసాలను తట్టుకోలేకే రాజీనామా
### ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వెల్లడి

గుంటూరు,మార్చి 20(ప్రజాజ్యోతి): ఎలాంటి షరతులు లేకుండానే తెలుగుదేశం పార్టీ లో చేరతానని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్ తెలిపారు. గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా. దాదాపు 14 ఏళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా. 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు. జగన్ మాట విని కార్యకర్తలు, అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట



తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్‌కు పదవి అంటూ మోసం చేశారు.

పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు. చిలకలూరిపేట నుంచి గెలిచిన వ్యక్తి 2024లో గుంటూరుకు వెళ్లారు. అప్పుడు కూడా నియోజకవర్గంలో నన్ను సంప్రదించకుండా.. నన్ను కాదని వేరే వారిని నిలబెట్టారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. గుంటూరులో 53వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన వారికి తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పనిచేసిన నన్ను, కార్యకర్తలను కనీసం సంప్రదించలేదు. అందుకే వైకాపాకు రాజీనామా చేస్తున్నా. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తర్వాతే పార్టీ మారుతున్నా. ఆత్మగౌరవం కోసమే వైకాపాను వీడుతున్నా. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతా' అని మర్రి రాజశేఖర్ తెలిపారు.

## బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం తొలగింపు



ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐ ఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజారిటీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడం వల్ల ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు. కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో సలైవా వాడటంపై నిషేధం విధించారని, ఇప్పుడు పరిస్థితులు మెరుగు పడిన నేపథ్యంలో తిరిగి ఆ వెసులుబాటును కల్పించాలని పలువురు క్రికెటర్లు కోరుతున్నారు. భారత్ వెటరన్ మహ్మద్ షమీ, సౌతాఫ్రికా మాజీ పేసర్ వెర్నన్ ఫిలాండర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ టిమ్ సౌతీ ఈ వెసులుబాటును కలిపించాలని ఐసీసీని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్లో ఈ వెసులుబాటును కల్పించడం, చాలామంది బౌలర్లు ఊరట కలిగించనుంది. నిజానికి టెస్టుల్లో ఈ వెసులుబాటు వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. అయితే వైట్ బాల్ క్రికెట్లో కూడా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుందనే నేపథ్యంలోనే ఐపీఎల్ యాజమాన్యం ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపిందనే టాక్ నడుస్తోంది. ఇప్పటివరకు డీఆరెస్ అంటే డెసిషన్ రివ్యూ సిస్టమ్ ను కేవలం ఔట్, నాటౌట్ , నోబాల్, వైడ్ బాల్ వరకే లీగ్ లో వాడేవారు. ఈ ఎడిషన్ నుంచి హైట్ వైడ్ బాల్ కు కూడా వాడనున్నట్లు తెలుస్తోంది. బ్యాటర్ పై నుంచి బంతి వెళ్లినప్పుడు అది వైడ్ బాల్, అవునో కాదో తేల్చేందుకు డీఆరెస్ ను వాడేందుకు ఆటగాళ్లకు అనుమతి లభించనుంది. ఈ క్రమంలో ఆట మరింత ఆసక్తిగా మారనుంది. తాజాగా ఈ నిబంధన గురించి కూడా మీటింగ్ లో చర్చించే అవకాశముంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే, ఈ నిబంధనను అమలు పరిచే అవకాశాలే ఎక్కువగాఉన్నాయి.

## రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ కు జంపాకు నో ఛాన్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. మరో రెండు రోజుల్లో ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుంది. ఆదివారం ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది. గతేడాది తృటిలో టైటిల్ చేజార్చుకొని రన్నరప్‌గా నిలిచిన ఆరెంజ్ ఆర్మీ.. ఈసారి విజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంతో టీమ్ బలహీనతలను అధిగమించిన సన్‌రైజర్స్.. పేపర్‌పై భీకరంగా కనిపిస్తోంది. ఇప్పటికే జట్టు ఆటగాళ్లంతా హైదరాబాద్ చేరి ముమ్మరంగా సాధన చేస్తున్నారు. తొలి మ్యాచ్ నుంచే సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ అత్యుత్తమ జట్టును బరిలోకి దించనుంది. ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో జట్టులో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో టీమ్ కాంబినేషన్ ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వేలానికి ముందే కోర్ టీమ్ సభ్యులను రిటైన్ చేసుకోవడం ఆరెంజ్ ఆర్మీకి కలిసొచ్చే అంశం. వేలానికి ముందే అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లను సన్‌రైజర్స్ రిటైన్ చేసుకుంది. గత సీజన్‌లో ఈ ఇద్దరూ పరుగుల విధ్వంసం సృష్టించారు. జట్టుకు అదిరిపోయే ఆరంభాలను అందించారు. ఈ క్రమంలోనే ఈ జోడీనే మరోసారి సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనుంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. జట్టులోకి కొత్తగా వచ్చిన ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. అయితే టాప్-3 బ్యాటర్లు లెఫ్టాండర్సే కావడం సన్‌రైజర్స్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం ఆలోచిస్తే టాప్-3 బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయవచ్చు.మిడిలార్డర్‌లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు హెన్రీచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్ బరిలోకి దిగనున్నారు. గతేడాది నితీష్, క్లాసెన్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. అభినవ్ మనోహర్ కూడా చెలరేగితే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తిరుగుండదు. అభినవ్ మనోహర్‌కు ఫినిషర్‌గా గుర్తింపు ఉంది. ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ ఆడమ్ జంపాకు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు లేవు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అభినవ్ మనోహర్‌లు స్పిన్ బౌలింగ్ చేయగలరు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రాహుల్ చాహర్ బరిలోకి దిగనున్నాడు. ఈ క్రమంలోనే బ్యాటింగ్ డెప్త్ కోసం పేస్ ఆల్‌రౌండర్ అయిన వియాన్ మల్డర్‌ను ఆడించే అవకాశం ఉంది. ఉప్పల్ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనున్ననేపథ్యంలో సన్‌రైజర్స్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యత ఇవ్వనుంది. స్పిన్నర్ కావాలని భావిస్తే వియాన్ మల్డర్ స్థానంలో ఆడమ్ జంపా బరిలోకి దిగుతాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ పేస్ విభాగాన్ని ప్యాట్ కమిన్స్‌తో పాటు మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్ నడిపించనున్నారు. ఈ ముగ్గురికి నితీష్ కుమార్ రెడ్డి అండగా నిలవనున్నాడు. వియాన్ మల్డర్ బరిలోకి దిగితే అతను కూడా పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. షమీ ఫిట్‌నెస్‌పై సందేహాలున్నాయి. బౌలింగ్‌లో కమిన్స్‌తో పాటు షమీ రాణిస్తే ఆరెంజ్ ఆర్మీకి తిరుగుండదు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రాహుల్ చాహర్ ఆడనున్నాడు. అయితే సన్‌రైజర్స్ జట్టులో 11 మంది బ్యాటర్లకు బ్యాటింగ్ చేసే సామర్థ్యం ఉండటం కలిసొచ్చే అంశం. ఇంపాక్ట్ ప్లేయర్లుగా సమర్జిత్ సింగ్, సచిన్ బేబీలు ఆడనున్నారు.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా):**

ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్, వియాన్ మల్డర్/ఆడమ్ జంపా, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, మహమ్మద్ షమీ, రాహుల్ చాహర్.

ఇంపాక్ట్ ప్లేయర్స్: సమర్జిత్ సింగ్, సచిన్ బేబీ

## ఐపీఎల్ కప్పు కోసం రికీ పాంటింగ్ పూజలు!

ఐపీఎల్ 2025 కోసం అన్ని టీమ్స్ ప్రాక్టీస్ చేస్తుంటే ఓ టీమ్ మాత్రం పూజలు చేస్తోంది. అది కూడా ఏ సాధారణ పూజలు కాదు.. పెద్ద పెద్ద హెూమాల రేంజ్‌లో చేస్తున్నారు. ఆ పూజలు చూస్తే ప్రత్యర్థులు కూడా భయపడి వారితో మ్యాచ్‌లు ఓడిపోయేలా ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ పుట్టినప్పటి నుంచి ఆడుతన్నా.. ఒక్కసారి కూడా ట్రోఫీ గెలవలేదు. వారితో పాటు ఢిల్లీ క్యాపిటల్స్, ఆర్సీబీ కూడా కప్పు కొట్టకపోయినా.. వాళ్లకున్నంత ఫ్యాన్ బేస్ కూడా పంజాబ్‌కు లేదని చెప్పు కోవచ్చు. ట్రోఫీ గెలిచేందుకు వాళ్లు చాలా సార్లు టీమ్‌లను మార్చేశారు.



కెప్టెన్లను ఎన్ని సార్లు మార్చారో లెక్కేలేదు. అలాగే అనేక సార్లు జెర్సీలు, జెర్సీ రంగులు, లోగోలు ఏకంగా టీమ్ పేరు కూడా మార్చుకున్నారు. ఎన్ని మార్చినా, ఏం చేసినా వాళ్లకు కప్పు మాత్రం రాలేదు. అయితే ఈ సారి మాత్రం కప్పు కచ్చితంగా కొట్టాలనే ఉద్దేశంతో ఏకంగా భారీ భారీ పూజలు కూడా చేస్తున్నారు.అయితే ఈ పూజలో పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లతో పాటు ఆ జట్టు హెడ్ కోచ్, ఆస్ట్రేలియా దిగ్గజ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పాల్గొన్నాడు. అక్కడున్న పూజారులు పూజలు చేయిస్తుంటే.. ఆయన పూజలో పాల్గొన్నారు. ఈ పూజలు చూస్తుంటే ఈ సారి కప్పు పంజాబ్ కొట్టేలా ఉందని అభిమానులు సరదాగా కామెంట్ చేస్తున్నారు. మరి ఈ పూజలు పంజాబ్ కింగ్స్‌కు ఎంత వరకు కలిసి వస్తాయో, వారికి మొదటి ఐపీఎల్ ట్రోఫీని అందిస్తాయో లేదో చూడాలి. ఇక పోతే పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఓవరాల్‌గా పంజాబ్ టీమ్ కూడా బాగుంది.

## గాయాలతో ఐపీఎల్ కు దూరమైన పలువురు క్రికెటర్లు



క్రికెట్ ప్రపంచంలో ఐపీఎల్ కు ఉన్న క్రేజ్ గురించి అందరికీ తెలిసిందే. జీవితంలో ఒక్కసారైనా ఈ మెగాటోర్నీలో ఆడదామని ప్రపంచంలోని అందరు క్రికెటర్లు కలలు కంటుంటారు. దీని కోసం వందల సంఖ్యలో ఐపీఎల్ వేలంలో పేర్లు నమోదు చేసుకుంటారు. అయితే లక్కు మాత్రం కొందరినే వరిస్తుంది. అలా వరించిన వారికి కూడా లక్కు ఒక్కోసారి కలిసి రాదు. గాయాల బారిన పడి సీజన్ కు మిస్ అవుతుంటారు.సౌతాఫ్రికాకు చెందిన లీజాడ్ విలియమ్స్ ఈ ఏడాది ఐపీఎల్ మిస్ కానున్నాడు. గాయం కారణంగా తను మెగాటోర్నీ నుంచి తప్పుకున్నాడు. ముంబై ఇండియన్స్ రూ.75 లక్షలకు అతడిని కొనుగోలు చేయగా, ఇప్పుడు అతను దూరమయ్యాడు. అతని స్థానంలో సౌతాఫ్రికాకే చెందిన కార్బిన్ బోష్ ను ముంబై జట్టులోకి తీసుకుంది. గతంలో బోష్.. రాజస్థాన్ రాయల్స్ తరఫున నెట్ బౌలర్ గా సేవలందించాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో కుడి కాలి బొటనవేలి గాయానికి గురయ్యాడు ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బ్రైడెన్ కార్స్. వేలంలో అతడిని రూ.1 కోటికి సన్ రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసింది. కార్స్ దూరం కావడంతో సౌతాఫ్రికా ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్ ను జట్టులోకి తీసుకుంది. తనను రూ.75 లక్షలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్ సంచలనం ఈ సారి ఐపీఎల్ వేలంలో అనూహ్య ధర పలికాడు. రూ.4.80 కోట్లకు ముంబై ఇండియన్స్ అతడిని కొనుగోలు చేసింది. అయితే బ్యాడ్ లక్ తో తను గాయపడ్డాడు. అతని స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ కే చెందిన ముజీబుర్ రహ్మాన్ ను ముంబై రూ.2 కోట్లతో జట్టులోకి తీసుకుంది. ఇండియన్ పేస్ సంచలనం ఉమ్రాన్ మాలిక్ కూడా గాయం బారిన పడ్డాడు. మెగాటోర్నీకి కేవలం వారం ముంగిట తను గాయపడి, టోర్నీకి దూరమయ్యాడు. రూ.75 లక్షలతో తనను కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు కొనుగోలు చేసింది. అయితే గాయంతో అతను అందుబాటులో లేకుండా పోవడం నిజంగా విచారించతగినదే. గత సీజన్ లో తను అంతంతమాత్రంగానే రాణించాడు. ఐపీఎల్ 2024లో కేవలం ఒక్క మ్యాచ్ సన్ రైజర్స్ తరపున ఆడాడు. అతని స్థానంలో చేతన సకారియాను కేకేఆర్ కొనుగోలు చేసింది. ఇక ఐపీఎల్ 2025 ఈనెల 22 నుంచి ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఈ మ్యాచ్ జరుగుతుంది.

## సీఎస్‌కేను మరో రెండేళ్లు నిషేధించండి!

### చెన్నై జట్టు అభిమానుల డిమాండ్



చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ఫ్రాంచైజీని మరో రెండేళ్ల పాటు నిషేధించాలని ఆ జట్టు అభిమానులే డిమాండ్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ.. టికెట్ల విషయంలో అభిమానులను దారుణంగా మోసం చేసిందని ఆరోపిస్తున్నారు. టికెట్లను అధిక ధరలకు విక్రయించడమే కాకుండా.. సగం టికెట్లను మాత్రమే ఆన్‌లైన్‌లో పెట్టారని మండిపడుతున్నారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మార్చి 23(ఆదివారం)న చెపాక్ మైదానం వేదికగా ముంబై ఇండియన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు బుధవారమే ప్రారంభమయ్యాయి. చెన్నై చెపాక్ స్టేడియానికి 40 వేల సీటింగ్ కెపాసిటీ ఉండగా.. ఇందులో 35వేలకు పైగా టికెట్లను ఆన్‌లైన్ ద్వారా విక్రయించాలి.అయితే ఆన్‌లైన్‌లో రిలీజ్ చేసిన క్షణాల్లోనే టికెట్లన్నీ అయిపోయాయి. టికెట్ల కోసం గంటలకొద్దీ ఆన్‌లైన్ వేదికగా వేచి ఉన్నా.. దొరకలేదని, అసలు టికెట్లు ఆన్‌లైన్ ద్వారా అమ్మడం లేదని సీఎస్‌కే ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. స్టేడియంలోని సగం టికెట్లను తెలిసిన వారికే ఇస్తున్నారని, మరికొన్ని బ్లాక్‌లో అమ్ముతున్నారని ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. 40 వేల టికెట్లు మాత్రమే ఉండగా.. ఈ మ్యాచ్ కోసం రెండు లక్షల యాభై వేల మంది వేచి చూసినట్లు గణంకాలు చెబుతున్నాయి. చెన్నైలో ధోనీకి ఫుల్ క్రేజ్ ఉండటంతో పాటు ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ బరిలోకి దిగుతుండటం కూడా టికెట్లను డిమాండ్‌ను అమాంతం పెంచినట్లు తెలుస్తోంది.చెపాక్ స్టేడియంలో కనీస టికెట్ ధరనే రూ. 1400గా ఉండగా.. బ్లాక్‌లో ఒక్కో టికెట్‌ను 10 రెట్లు పెంచి అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌ను మరో రెండేళ్ల పాటు నిషేధం విధించాలని సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. గతంలో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో పాటు రాజస్థాన్ రాయల్స్‌పై రెండేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే.

## మైదానంలో నాకు అండగా నిలవండి



ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ అభిమానులకు ఓ అభ్యర్థన చేశాడు. ఈ సారి తాను మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు హేళన చేయకుండా అండగా నిలవాలని కోరాడు. బ్యాటింగ్ చేసే సమయంలో.. టాస్ సందర్భంగా మైదానంలోకి వచ్చినప్పుడు తనను ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేసిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు కట్టబెట్టడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. సీజన్ మొత్తం అతనిపై విమర్శలు గుప్పించారు. టాస్ సమయంలో.. బ్యాటింగ్ చేసేటప్పుడు రోహిత్ అని గట్టిగా అరుస్తూ దారుణంగా అవమానించారు. కెప్టెన్సీ ఆఫర్‌తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడని, హార్దిక్ కారణంగానే రోహిత్ సారథ్యం కోల్పోయాడని ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. సొంత అభిమానుల చేత ఘోర అవమానానికి గురైన హార్దిక్ పాండ్యా తీవ్ర మానసిక క్షోభను అనుభవించాడు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి అద్భుతంగా పుంజుకొని టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ కూడా హార్దిక్ పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించింది. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన హార్దిక్ పాండ్యా అభిమానులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు నన్ను ప్రోత్సహించండి. నేను సిక్స్ కొట్టినప్పుడు గట్టిగా అరుస్తూ మరింత మద్దతు తెలపండి. టాస్ కోసం వచ్చినప్పుడు.. బౌలింగ్ చేస్తున్నప్పుడు కూడా నాకు అండగా నిలవండి. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జెర్సీ కలర్ తప్పా మరే రంగును చూడకూడదనుకుంటున్నా. మిమ్మల్ని నేను కోరేది ఒక్కటే.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు గతేడాది అతనికి జరిగిన అవమానాన్ని మరిచిపోలేదనే విషయాన్ని సూచిస్తున్నాయి. నిషేధం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టును నడిపించనున్నాడు.

## విడాకులు తీసుకున్న చాహల్, ధనశ్రీ

### విడాకులు మంజూరు చేసిన బాంద్రా ఫ్యామిలీ కోర్టు
### ధన శ్రీకి రూ.4.75 కోట్లు భరణం చెల్లింపు

భారత స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు చాహల్




తరఫు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. విడాకుల పిటిషన్ విచారణ కోసం చాహల్, ధనశ్రీ గురువారం కోర్టుకు వచ్చారు. అయితే విడాకులు కోరుతూ ఈ జంట ఫిబ్రవరి 05న ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించింది. తాము పరస్పర అంగీకారంతో విడిపోతున్నందు వల్ల 6 నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని కోర్టును కోరింది. దీనిని ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో ఈ జంట బాంబే హై కోర్టును ఆశ్రయించగా, పరస్పర అంగీకారం ఉన్నప్పుడు విరామ గడువు అవసరం లేదని ఇటీవల రద్దు చేసింది. విడాకుల పిటిషన్‌పై గురువారం నాటికి నిర్ణయం తీసుకోవాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు చాహల్, ధనశ్రీకి విడాకులు మంజూరు చేసింది. అలాగే ధన శ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం. ఈ మొత్తంలో చాహల్ ఇప్పటికే రూ. 2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది. కూలింగ్ పీరియడ్ పిటిషన్‌ను తోసిపుచ్చినందున భరణం కింద చెల్లించాల్సిన మిగతా మొత్తాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోవడం లేదని పేర్కొంది. చాహల్, ధనశ్రీ వివాహం 2020లో జరిగింది. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే ఈ జంట గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పదాన్ని తొలగించడం వల్ల వీరు విడిపోతున్నారని వార్తలొచ్చాయి. తాజాగా వారిద్దరికి విడాకులు మంజూరయ్యాయి. కాగా, మార్చి 21నుంచి చాహల్ ఐపీఎల్ టోర్నమెంట్ లో బిజీగా ఉండనున్నాడు. ఈ సీజన్‌లో చాహల్ పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీకి ఆడనున్నాడు. గతేడాది జరిగిన మెగా వేలంలో పంజాబ్ రూ.18 కోట్ల భారీ ధరకు చాహల్‌ను కొనుగోలు చేసింది.



## చట్టప్రకారమే నిర్వహిస్తున్న స్కిల్ బేస్డ్ గేమ్స్ కు మాత్రమే ప్రకటనలు చేసిన హీరో విజయ్ దేవరకొండ

బెట్టింగ్ యాప్స్ కు హీరో విజయ్ దేవరకొండ ప్రచారం చేశాడనే రూమర్స్ ప్రసారమవుతున్న నేపథ్యంలో ఆయన టీమ్ ఈ అసత్య వార్తలపై క్లారిటీ ఇచ్చింది. స్కిల్ బేస్డ్ గేమ్స్ కు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారం నిర్వహించాడని, ఆ కంపెనీలు చట్టప్రకారమే నిర్వహిస్తున్నాయని ఈ సందర్భంగా విజయ్ పీఆర్ టీమ్ తెలియజేసింది. ఆన్ లైన్ స్కిల్ బేస్డ్ గేమ్స్ అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారకర్తగా పరిమితమయ్యారు. విజయ్ దేవరకొండ ఏ యాడ్ చేసినా, ఏ కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా ఆ కంపెనీని లీగల్ గా నిర్వహిస్తున్నారా లేదా అనేది ఆయన టీమ్ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ కంపెనీ లేదా ప్రాడక్ట్ కు చట్టప్రకారం అనుమతి ఉంది అని వెల్లడైన తర్వాతే విజయ్ ఆ యాడ్ కు ప్రచారకర్తగా ఉంటారు. విజయ్ దేవరకొండ అలాంటి అనుమతి ఉన్న ఏ 23 అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా పనిచేశారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు గౌరవనీయ సుప్రీం కోర్టు తెలియజేసింది. ఏ 23 అనే కంపెనీతో విజయ్ దేవరకొండ ఒప్పందం గతేడాది ముగిసింది. ఇప్పుడు ఆ సంస్థతో విజయ్ కు ఎలాంటి సంబంధం లేదు. విజయ్ దేవరకొండ విషయంలో పలు మాధ్యమాలలో ప్రసారమవుతున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. విజయ్ ఇల్లీగల్ గా పనిచేస్తున్న ఏ సంస్థకూ ప్రచారకర్తగా వ్యవహరించలేదు.




## కన్నప్ప 'మహాదేవ శాస్త్రి' గ్లింప్స్ విడుదల

డా. మంచు మోహన్ బాబు పుట్టిన రోజు (మార్చ్ 19) సందర్భంగా 'కన్నప్ప' నుంచి మహాదేవ శాస్త్రిని పరిచయం చేశారు. ఈ మేరకు మేకర్లు ఓ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మహాదేవ శాస్త్రి పాత్ర కోసం మోహన్ బాబు ఎలా మేకోవర్ అయ్యారు? షూటింగ్ ఎలా జరిగింది? ఆ పాత్ర కోసం పడిన కష్టం ఏంటి? అని తెలియజేసేలా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో సుద్దాల అశోక్ తేజ సాహిత్యం, శంకర్ మహదేవన్ గాత్రం, స్టీఫెన్ దేవస్సీ బాణీ అద్భుతంగా ఉంది. మహదేవ శాస్త్రి ఔనత్యాన్ని తెలియజేసేలా ఈ పాట ఉండబోతోందని అర్థం అవుతోంది. మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప సినిమాను ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్లు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అలాగే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అతి త్వరలోనే కన్నప్ప ట్రైలర్‌ను రిలీజ్ చేసి మరింతగా అంచనాలు పెంచేందుకు చిత్రయూనిట్ రెడీగా ఉంది.

## ఆకట్టుకుంటోన్న 'L2E: ఎంపురాన్' ట్రైలర్

'నా బిడ్డలు కారు నన్ను ఫాలో అయితే.. నన్ను ఫాలో అయినవాళ్లే నా బిడ్డలు' 'పి.కె.రాందాస్‌గారు మిగిల్చి వెళ్లిన ఈ యుద్ధంలో ఈ పార్టీని, ఈ రాష్ట్రాన్ని శాశ్వతంగా కూల్చాలని ◌ంచింది నా ముందు నిల్చుని ఎదిరించిన శత్రువులు కాదు' 'మనదేశంలో రాజనీతి ఓ వ్యాపారం' 'మనుషుల ప్రాణాల కంటే ఓ రక్త సంబంధానికైనా విలువ ఉంటుందని నేను అనుకోవటం లేదు' 'స్టీఫెన్ ఎక్కడ' 'అతని కళ్లు అన్నింటినీ చూస్తున్నాయి' 'చీకటి గ్రహాల ఎంపురాన్' 'కేరళ రాష్ట్రంలో ఓ సాధారణ ఎమ్మెల్యే అతను. అతన్ని చూసి ఎందుకు భయపడుతున్నారు? మనకు తెలియంది ఏదో ఒకటి స్టీఫెన్ నెడుంపల్లి కథలో ఉంది' 'దైవపుత్రుడే అన్యాయం చేస్తున్నప్పుడు సైతాన్‌ను కాకుండా ఎవర్ని సాయం అడగగలం' 'స్టీఫెన్ మళ్లీ తిరిగి వచ్చి నీ మనిషిని, దైవానికి ఆత్మలాంటి దేశాన్ని కాపాడుకో'

వంటి పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో 'L2E: ఎంపురాన్' ట్రైలర్ వచ్చేసింది. 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ అయిన 'లూసిఫర్' సినిమాకు ఇది సీక్వెల్. మూడు భాగాలుగా రాబోతున్న ఈ చిత్రంలో ఇది రెండో భాగం. తొలి భాగాన్ని మించిన ట్విస్టులు, టర్నులు, రాజకీయ వ్యూహాలు, పన్నాగాలు, వాటిని తిప్పి కొట్టే ప్రతి వ్యూహాలు, ధీటైన హీరోయిజం.. వావ్ అనిపించే సన్నివేశాలు, నిర్మాణాత్మక విలువలతో 'L2E: ఎంపురాన్' ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ఓ అద్భుతమైన



సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను మార్చి 27న అందించనుందని ట్రైలర్‌తో మేకర్స్ క్లియర్ కట్‌గా చెప్పేశారు. తొలి భాగాన్ని మించే పాత్రలను ఇందులో పరిచయం చేయబోతున్నారు. కథానాయకుడు కాపాడుతున్న రాజ్యాన్ని కబలించటానికి బలవంత◌లైన శత్రువులందరూ ఏకమై యుద్ధం చేయటానికి సిద్ధమైతే ఏం జరుగుతుంది.. హీరో దాన్నెలా తిప్పి కొట్టి తన రాజ్యాన్ని, ప్రజలను కాపాడుకున్నాడనేదే కథాంశం అని ట్రైలర్‌లో తెలుస్తుంది.

## మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వార్షిక ఏకత్వ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ

ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరిగే మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ యొక్క వార్షిక ఏకత్వ



దినోత్సవ వేడుక 2025 ఈ ఏడాది విజయ్ దేవరకొండ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారని మరింత ప్రత్యేకంగా జరిగింది. సురారంలోని మల్లారెడ్డి క్రికెట్ గ్రౌండ్ లో ఈ వేడుక మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సిహెచ్ మల్లారెడ్డి, మల్లారెడ్డి గారు యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛైర్మన్, డా. భద్రారెడ్డి గారు , మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ ఛైర్మన్, డా. సిహెచ్ ప్రీతి రెడ్డి గారు , మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్మన్, స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నితిన్ , స్టార్ హీరో తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ గారు మాట్లాడుతూ.. మల్లారెడ్డి ఎప్పటికప్పుడు చెబుతుంటారు పాలు, పూలు అమ్మి ఈ స్థాయికి వచ్చానని, దేశం గర్వించదగిన మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, కానీ అందులో అంతకన్నా ఆయనకు విద్యార్థుల ప్రేమ ఎంతో విశేషమైనదని అన్నారు. "మనకు నచ్చిన పనిని చేస్తే మనం నిజంగా సంతోషంగా ఉంటాము. అందుకే సినిమాల షూటింగ్ సమయంలో సంతోషంగా ఉంటాను, సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇంకా ఆనందంగా ఉంటాను" అని విజయ్ దేవరకొండ అన్నారు.

అలాగే, "ఎప్పుడూ స్టూడెంట్స్ తో ఉంటే చాలా ఉత్సాహంగా ఉంటాను. నా కాలేజీ రోజులు గుర్తుకువస్తాయి. 10 సంవత్సరాల క్రితం 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చాలామంది కాలేజీలను తిరిగి, విద్యార్థులతో మాట్లాడిన అనుభవం గుర్తు అవుతుంది" అని ఆయన గుర్తుచేసారు.

"జీవితంలో మీరు ఇష్టపడిన వాటిని చేస్తే సంతోషంగా ఉంటారు. జీవితం లో 3 విషయాలు మనం గుర్తించాలి – ఆరోగ్యంగా ఉండటం, డబ్బు సంపాదించడం, మనం చేసే పనిని ఇష్టపడటం. ఇవి జరిగితే మనం సంతోషంగా ఉంటాం," అని విజయ్ దేవరకొండ సూచించారు.

"ఈ వయసులో మన తల్లిదండ్రుల మాట వినడం ముఖ్యం. వారు మనకు మంచి కోసమే చెబుతున్నారు. మన తల్లిదండ్రులని సంతోషంగా చూసుకోవడం మన మొదటి బాధ్యత. వారు సంతోషంగా ఉన్నప్పుడు మనం నిజమైన విజయాన్ని సాధించినట్లే" అని ఆయన చెప్పుకొచ్చారు.

ఈ వేడుకలో మరో ప్రత్యేక ఆకర్షణగా డా. సిహెచ్ ప్రీతి రెడ్డి గారి అద్భుత నృత్యం హాజరైన వారందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఆమె నృత్యం ఈ వేడుకకు మరింత సాంస్కృతిక వైభవాన్ని తెచ్చింది.

మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ విద్యార్థులకు ఈ వేడుక ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చింది మరియు యూనివర్సిటీ అందరినీ గర్వంతో ముందుకు నడిపించే ఒక ఇన్స్టిట్యూషన్‌గా అభివృద్ధి చెందుతుంది.



## మా టుక్‌టుక్ చిత్రం ఆడియన్స్‌ను నాన్‌స్టాప్‌గా ఎంటర్‌టైన్‌చేస్తుంది: నిర్మాత రాహుల్ రెడ్డి

ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. మార్చి 21న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాహుల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. ఆ విశేషాలివి.

**మీ నేపథ్యం?**

ఐటీ మల్టీపుల్ కంపెనీలో పనిచేస్తుండేవాడిని, ఆ తరువాత యానిమేషన్ స్టూడియో స్టార్ట్ చేశాను. ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైన దర్శకుడు సుప్రీత్‌తో కలిసి మొదటగా అలనాటి చిత్రాలు అనే వెబ్‌సిరీస్ చేశాను. నాకు సినిమాలంటే ఇంట్రెస్ట్ కూడా ఉండటంతో థియేటర్‌సినిమా చేయాలని అనుకున్నాను. సుప్రీత్ చెప్పిన ఈ ఫాంటసీ థ్రిల్లర్ నచ్చడంతో 'టుక్‌టుక్ చిత్రాన్ని స్టార్ట్ చేశాను. కంటెంట్ నచ్చడంతో అందరూ కలిసి, నేను యానిమేషన్‌లో కూడా ఉండటంతో.. ఈ పాంటసీ కథతో టుక్‌టుక్ కథను ప్రారంభించాం. దీనినే ఫ్రాంఛైజీ. కంటెట్‌తో పాటు కమర్షియల్ అంశాలు

**టుక్‌టుక్‌పై మీకున్న నమ్మకం ఎలాంటింది?**

కంటెంట్ ఉంటే ప్రేక్షులు ఆదిరిస్తారు అనేది నానమ్మకం, ఏ భాషలోనైనా కొత్తదనం కూడా ఆదరిస్తారు కంటెంట్ నచ్చితేనే కమర్షియల్ హిట్‌లుగా నిలుస్తాయి. ప్రొడ్యూసర్‌గా నా నమ్మకం అదే.

**టుక్‌టుక్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

టుక్ టుక్ అంటో త్రీవీల్ ఆటోను అంటారు. సినిమాలో టుక్ టుక్ ఆటో కీలక పాత్ర పోషించింది. అందుకే ఆ టైటిల్ పెట్టాం. సినిమాలో ఆర్టిస్టులను కూడా పాత్రలకు ఎవరి సెట్ అయితే వాళ్లనే తీసుకున్నాం.

**టుక్ టుక్‌లో కీలక పాత్ర పోషించిన రోషన్ నటించిన కోర్టు హిట్ కావడం మీ సినిమాకు ఎంత వరకు పస్ అవుతుంది?**

కోర్టు సినిమా హిట్ అవ్వడం మా సినిమాకు మంచి శుభారంభం. ఈ సినిమాతో కూడా రోషన్‌కు కూడా మంచి పేరు వస్తుంది. తప్పకుండా కోర్టు హిట్ అవ్వడం చాలా ప్లస్ అవుతుంది. మా సినిమాకు కూడా ప్రేక్షకుల్లో మంచి బజ్ వుంది.

**టుక్ టుక్‌లో ప్రధాన అంశాలు ఏమిటి?**

ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, ఫాంటసీ, థ్రిల్లింగ్ అన్ని అంశాలు ఉంటాయి. ప్రేక్షకులను రెండున్నర గంటలు నాన్‌స్టాప్‌గా ఎంటర్‌టైన్ చేస్తుంది.ఎక్కడ కూడా బోర్ కొట్టదు.

**దర్శకుడు సుప్రీత్‌తో ఈ సినిమా చేయడానికి కారణం?**

సుప్రీత్ చెపిన కథ బాగా నచ్చింది మా మా ఇద్దరి ఆలోచనలు, ఒకేలా ఉంటాయి. అతని మీద చేయగలడు అనే నమ్మకం ఉంది. మా నమ్మకాన్ని నిలబెట్టాడు.

**ఈ చిత్రంలో ఉన్న మ్యాజికల్ ఎలిమెంట్స్ గురించి?**

వెహికల్‌లో ఉన్నా మ్యాజికల్ ఎలిమెంట్స్‌కు ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. టీజర్, ట్రైలర్ చూడగానే అందరిలో ఆసక్తి ఉంది. అసలు ఇది పాంటసీనా, హారర్ అనే ఆసక్తి ఉంది. అందరికి సినిమాలో ఏముంది అనే ఆసక్తి అందరిలో మొదలైంది.

**సినిమా విడుదలకు ముందే అన్ని హక్కులు అమ్మేశారని తెలిసింది?**

సినిమా విడుదలకు ముందే డిజిటల్, శాటిలైట్ రైట్స్ హక్కులకు మంచి ఫ్యాన్సీ రేట్ వచ్చింది. థియేట్రికల్ రిలీజ్ కూడా ఎంతో శాటిస్‌ఫాక్షన్‌గా చేస్తున్నాం.

**మీరు ఎలాంటి సినిమాలు చేయాలని అనుకుంటున్నారు?**


ఈ రిజల్ట్‌ను బట్టి.. ఇదే కాంబినేషన్‌లో ఇంకా బెటర్ సినిమాలు చేయాలని అనుకుంటున్నాను. అన్ని జానర్ సినిమాలు టచ్ చేయాలని ఉంది. టుక్‌టుక్‌ను ఫ్రాంఛైజీలా చేయాలనే ఆలోచన ఉంది. ఈ సినిమాలో ఆ లీడ్‌ను కూడా వదిలేశాం.

**ఈ సినిమా చూసిన వాళ్ల నుంచి ఏమైనా ఫీడ్‌బ్యాక్ వచ్చిందా?:**

ఆల్‌రెడీ సినిమా చూసిన వాళ్లు మంచి ఫీడ్‌బ్యాక్ ఉంది. ఓటీటీ , శాటిలైట్ వాళ్లు చూసి ఆ హక్కులను తీసుకున్నారు. దీంతో సినిమా విజయంపై మాకు మరింత నమ్మకం పెరిగింది.

## బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ

సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ–బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు



పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు–కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ.

## ఏప్రిల్ లో గ్రాండ్ థియేట్రిల్ రిలీజ్ కు రెడీ అవుతున్న డిఫరెంట్ క్రైమ్ కామెడీ మూవీ "తాగితే తందానా"

త్రిగుణ్, సప్తగిరి కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "తాగితే తందానా". ఈ చిత్రాన్ని బీరం సుధాకర రెడ్డి నిర్మిస్తున్నారు. శ్రీనాథ్ బాదినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో సిమ్రాన్ గుప్తా హీరోయిన్.రియా అనే అమ్మాయి ఇంకో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇటీవలే సెన్సార్ నుంచి



యూఏ సర్టిఫికెట్ పొందిన "తాగితే తందానా" సినిమా ఏప్రిల్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.మద్యం సేవించిన ఎవరైనా కామ్ గా పడుకోవాలని, తాగినప్పుడు బ్రెయిన్ షార్ప్ గా పనిచేస్తుందని అతిగా ఆలోచిస్తే లేనిపోని ఇబ్బందుల్లో పడతారనే విషయాన్ని "తాగితే తందానా" సినిమాలో ఫన్నీగా చూపించామని, అందుకే సినిమాకు డోంట్ డ్రింక్ అండ్ థింక్ అనే ట్యాగ్ లైన్ యాడ్ చేశామని మేకర్స్ చెబుతున్నారు. క్రైమ్ కామెడీ జానర్ లో రూపొందిన ఈ సినిమా టీజర్, ట్రైలర్ త్వరలో రిలీజ్ చేయబోతున్నారు. త్వరలోనే "తాగితే తందానా" సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు.

## #RAPO22 రాజమండ్రి షెడ్యూల్ పూర్తి

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను నిర్మిస్తోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. అందుకని #RAPO22ను వర్కింగ్ టైటిల్‌గా వ్యవహరిస్తున్నారు. రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ ముగించుకుని చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది.

రాజమండ్రిలో 34 రోజుల పాటు నాన్ స్టాప్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేసింది RAPO22 యూనిట్. ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు ఒక యాక్షన్ సీక్వెన్స్, ఇంకా ఇంపార్టెంట్ టాకీ సీన్స్ షూటింగ్ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అందమైన లొకేషన్లను అంతే అందంగా క్యాప్చర్ చేశామని చిత్ర బృందం చెబుతోంది. రాజమండ్రిలో జరిగిన చిత్రీకరణలో హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సహా రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితర తారాగణం మీద సినిమా చిత్రీకరించారు. మార్చి 28వ తేదీ నుంచి హైదరాబాద్ షెడ్యూల్ మొదలవుతుందని నిర్మాతలు తెలిపారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756